జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :09 పేజీలు 8 వెల : 5 ఆదివారం 05 అక్టోబర్ 2025







## 'పోలవరం' నిధులకు దారేది!



- ప్రాజెక్టుకు రూ.1,027 కోట్ల మేర తక్షణ అవసరాలు
- ఎడమ కాలువ నిర్మాణ పనులకూ కావాలి
- సింగిల్ నోడల్ ఖాతాకు జమ కావాల్సినవి రూ.1,830 కోట్లు
- ఇప్పటికీ.. ఈ ఏడాది బడ్జెట్‌ను వినియోగించుకోలేదు

అమరావతి: పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.5,936 కోట్ల బడ్జెట్ కేటాయించినా.. ఆ నిధులను వినియోగించుకోలేదు. ఇప్పటికే ఆరు నెలలు గడిచిపోయాయి. గత ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన నిధుల్లో దాదాపు రూ.1,830 కోట్లు పోలవరం సింగిల్ నోడల్ ఖాతాకు చేరాల్సి ఉంది. వీటిని ఖర్చు చేసి, సంబంధిత ధ్రువీకరణ పత్రాలను కేంద్ర జల్‌శక్తికి పంపాలి. ఆ తరువాతే కేంద్రం కేటాయించిన నిధులు తీసుకునే వెసులుబాటు ఉంటుంది. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంతవరకు రెండుసార్లు కేంద్రం అడ్వాన్సుగా నిధులిచ్చింది. తొలిసారి రూ.2,807 కోట్లు, తర్వాత రూ.2,700 కోట్లు రాష్ట్రానికి వచ్చాయి. ప్రస్తుతం పోలవరం పునరావాసం, ఇతరత్రా బకాయిలు చెల్లిస్తే.. కేంద్రం నుంచి మళ్లీ నిధులు రాబట్టేందుకు ఆస్కారం ఉంటుంది. ఈ విషయాన్ని పోలవరం ప్రాజెక్టుపై సమీక్ష సందర్భంగా జలవనరుల శాఖ అధికారులు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు.





# ఆటోడ్రైవర్లకు ప్రత్యేక యాప్

అమరావతి:'ఆటో డ్రైవర్ల సేవలో' సభలో డ్రైవర్లకు నమూనా చెక్ అందజేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్. చిత్రంలో రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఎమ్మెల్యే బొండా ఉమా, మంత్రులు లోకేశ్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ కేశినేని శివనాథ్రాష్ట్రంలో మళ్లీ దుష్టశక్తులు రాకుండా కాపాడుకోవాలి. ఇప్పుడు అన్నీ ఇచ్చాక మనోళ్లు మరోలా ఆలోచిస్తారు. ఇంకొకరు వస్తే ఇంకేదో ఇస్తారనుకుంటారు. కానీ వాళ్లు ఏమీ ఇవ్వరు. ఉన్నవన్నీ తీసేస్తారని గుర్తుపెట్టుకోవాలి.గత ప్రభుత్వంలో అధ్వానమైన రోడ్లతో ఆటోల రిపేర్లకే డ్రైవర్లకు సగం ఖర్చయ్యేది. వారి ఒళ్లు హూనమయ్యేది. అంతకు ముందు మేం రోడ్లు వేస్తే, వాళ్లొచ్చి గుంతలుపెట్టి వెళ్లారు. మేం వచ్చాక రూ.3,400 కోట్లు ఖర్చు చేసి, 23 వేల కి.మీ. మరమ్మతులు చేశాం. భవిష్యత్తులో రోడ్లపై గుంతలుండవు.'ఉబర్, ర్యాపిడో తరహాలో 2.90 లక్షల మంది ఆటోడ్రైవర్ల కోసం ప్రత్యేక యాప్ రూపొందిస్తాం. నేరుగా బుకింగ్‌లు వచ్చేలా చేస్తాం. ఆటోస్టాండ్‌లకు వెళ్లి పడిగాపులు లేకుండానే, ఎక్కడున్నా సరే బుకింగ్ లభించేలా చూస్తాం. ఈ యాప్ నిర్వహణకు కంట్రోల్ రూమ్ కూడా ఏర్పాటు చేస్తాం. టెక్నాలజీతో మీకు లాభాలు అందిస్తాం. వాటిని అందిపుచ్చుకోవాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, వారినే అందులో సభ్యులుగా నియమిస్తామన్నారు. ఆటోడ్రైవర్ల భవిష్యత్ కోసం బోర్డు పని చేస్తుందని హామీ ఇచ్చారు. ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం అందించే 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని సీఎం చంద్రబాబు శనివారం విజయవాడలో ప్రారంభించి, బహిరంగ సభలో మాట్లాడారు. 'ఎక్కడా మీకు వేధింపులు ఉండవు. జరిమానాల జీవోను రద్దు చేస్తాం. ఆటోలను దశల వారీగా విద్యుత్ వాహనాలుగా మారుస్తాం. ఫిట్‌నెస్ పరీక్షల్లో పారదర్శకత తెస్తాం. చలానాలు సరళీకృతం చేస్తాం' అని హామీ ఇచ్చారు. అయితే నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడొద్దని, క్రమశిక్షణగా ఉండి, శాంతిభద్రతల పరిరక్షణలో మీ వంతు కృషి చేయాలని సూచించారు. పర్యాటకాభివృద్ధిలోనూ మీ పాత్ర కీలకమన్నారు. మీకు మంచి చేసిన ప్రభుత్వం గురించి ఆటో ఎక్కిన ప్రయాణికులకు తెలియజేయాలని సీఎం ఆటోడ్రైవర్లను కోరారు.'ఆటో డ్రైవర్ల సేవలో' సభకు ఓ డ్రైవర్ కుటుంబంతో కలిసి వస్తున్న సీఎం చంద్రబాబుమళ్లీ దుష్టశక్తులు వదు'మహిషాసురుణ్ని దుర్గమ్మ వధించి, ప్రజలను రక్షించడంతో దసరా పండుగ వచ్చింది. శ్రీకృష్ణుడు, సత్యభామ నరకాసురుణ్ని చంపి, ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడంతో దీపావళి వచ్చింది. దుష్టులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదనేదే ఈ పండుగల సందేశం. ఈ సభకు నేను, పవన్‌కల్యాణ్ తదితరులంతా 14 కి.మీ. ఆటోల్లో ప్రయాణించి జల్సాగా వచ్చాం. అదే గత ప్రభుత్వంలో సమావేశాలకు పరదాలు కట్టుకొని వచ్చేవారు.



# హైడ్రా దూకుడు

2లో

- మరోమారు హైడ్రా దూకుడు
- కొండాపూర్‌లో 36 ఎకరాల్లో ఆక్రమణల కూల్చివేత
- హైకోర్టు తీర్పుతో తాత్కాలిక షెడ్లను కూల్చిన హైడ్రా
- దాదాపు 3600 కోట్ల విలువైన భూమిగా వెల్లడి

భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది.

తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు.

# తెలంగాణలో

## స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టులో పిటిషన్



దిల్లీ: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ వంగ గోపాల్‌రెడ్డి సెప్టెంబరు 29న సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం ఈనెల 6న పిటిషన్‌పై విచారణ జరపనుంది.తెలంగాణలో స్థానిక ఎన్నికలకు ఇటీవల నగారా మోగింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు టెండర్ పక్రియ

నల్లగొండ: రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగం టెండర్ పక్రియ ప్రారంభం కానుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ లోపు టెండర్లు పూర్తి చేసి జనవరిలో పనులు ప్రారంభించేలా చేస్తామని చెప్పారు. శనివారం నాడు మంత్రి చిట్యాల లో మీడియాతో మాట్లాడుతూ.. 2017- 18 లో ప్రధాని మోదీ ఉత్తర భాగం రీజినల్ రింగ్ రోడ్డుకు అంగీకరిస్తే..బిఆర్ఎస్ ప్రభుత్వం భూ సేకరణ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని మంత్రి కోమటి రెడ్డి నాటి కేసీఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డారు. తాను ఎంపీగా ఉన్నపుడు రైతులకు అన్యాయం జరగకుండా ధర్నాలో పాల్గొని,ప్రజా ప్రభుత్వం వచ్చి మంత్రి అయిన తర్వాత మార్కెట్ రేట్ ఇప్పించి రైతులను ఒప్పించానని అన్నారు. తాను మంత్రిగా అయిన కొత్తలో 6శాతం భూసేకరణ మాత్రమే అయితే రైతులను ఒప్పించి ఇప్పుడు 98శాతం పైగా పూర్తి చేసామని చెప్పారు.4లేన్ల ట్రిపుల్ ఆర్ 2035 నాటికి ట్రాఫిక్ రద్దీ పెరుగుతుందని, భవిష్యత్ అవసరాల దృష్ట్యా 6లేన్లుగా మార్చుకున్నామని తెలిపారు.రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో ఎవరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదనీ,రైతులు ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. అలైన్మెంట్ విషయంలో పెద్ద వాళ్ళకు ఒక న్యాయం,పేద వాళ్లకు ఒక న్యాయం ఉండదని అందులో ఎలాంటి అనుమానం అవసరం లేదని తేల్చి చెప్పారు. నల్లగొండ బిడ్డగా..ఈ గడ్డకు అన్యాయం జరిగితే ఊరుకోనని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పునరుద్ఘాటించారు. సంగారెడ్డి నుండి నర్సాపూర్,తూప్రాన్, గజ్వేల్,జగదేవపూర్ వయా భువనగిరి,చౌటుప్పల్ వరకు 161.518కిలో మీటర్ల నార్త్ పార్ట్ ఉండనుందని అన్నారు. భూసేకరణ కోసం 6వేల కోట్లు ఖర్చు అవుతున్నాయని కేంద్రం,రాష్ట్రం చెరిసగం వాటా ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటా 3వేల కోట్లు హడ్కో రుణం తెచ్చామని అన్నారు. ఇప్పటికే పలు మార్లు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిశామని,ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,తాను కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం అయ్యామని పనులు వేగం చేసేలా మాట్లాడామని చెప్పారు. ఉత్తర భాగం అలైన్మెంట్ లో ఎలాంటి మార్పు ఉండదని,జనవరిలో పనులు ప్రారంభిస్తామని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. అందుకు కేంద్రం సహకరించాలని కోరారు. దక్షిణ భాగం విషయంలో రైతుల అనవసర ఆందోళన చెందొద్దని మంత్రి భరోసా కల్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆర్ అండ్ బి మినిస్టర్ అయిన తాను రైతుల అంగీకారం తోనే ముందుకు పోతామని తేల్చిచెప్పారు. నేను రైతు బిడ్డను..రైతుకు అన్యాయం జరిగితే ఊరుకుంటానా అంటూ త్వరలోనే ముఖ్యమంత్రి తో మాట్లాడి మంత్రుల కమిటీ వేస్తామని తనను కలిసిన రైతులకు హామీ ఇచ్చారు. అయితే ఇటీవల పత్రికల్లో,సోషల్ మీడియాలో రీజినల్ రింగ్ రోడ్డు విషయంలో అసత్య ప్రచారం చేస్తున్నారని రైతులు ఎవ్వరు ఆందోళన చెందాల్సిన అక్కర్లేదన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ, నిర్మాణం కోసం 45వేల కోట్ల వరకు ఖర్చు అవుతుంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు కట్టిన,ఇప్పుడు లక్షన్నర కోట్ల విలువ గల క్షఖీఖీ ను 7వేల కోట్లకు అమ్ముకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నదని,చరిత్రలో రోడ్లను అమ్ముకున్న పాపం బిఆర్ఎస్ ది మాత్రమేనని దుయ్యబట్టారు. రోడ్లు అమ్ముకున్న వాళ్లే..అబద్ధపు ప్రచారాలతో రైతులను గందరగోళానికి గురిచేస్తున్నారనీ, వాళ్ల ట్రాప్ లో పడొద్దని రైతులను కోరారు. వాళ్ళు ఒక్క ఇల్లు కట్టలే,రేషన్ కార్డు ఇయ్యలే,సన్న బియ్యం
ఇయ్యలే,ఇంటికి ఉచిత కరెంట్ ఇయ్యలే కానీ లక్షల కోట్లు అప్పులు మాత్రం చేసారని ఎద్దేవా చేశారు. నితిన్ గడ్కరీ వ్యక్తిగతంగా తనను ఇష్టపడే వ్యక్తని తన పేరు చెప్పి గౌరెల్లి భద్రాచలం హైవే,ఎల్బీనగర్, మల్కాపురం రోడ్డు జీవో ఇచ్చారని గుర్తు చేశారు. హైదరాబాద్-విజయవాడ హైవే 8లేన్ల నిర్మాణ పనులు వచ్చే ఫిబ్రవరిలో ప్రారంభం అవుతాయని మరోమారు స్పష్టం చేశారు.

## నగరంలో మరోమారు వర్షం

హైదరాబాద్: హైదరాబాద్‌లో పలుప్రాంతాల్లో శనివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు వర్షం కురిసింది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. దక్షిణ ఇంటీరియర్ కర్నాటక నుంచి కొమోరిన్ ప్రాంతం వరకు తమిళనాడు అంతరభాగంగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని తెలిపింది. తమిళనాడు తీరం వెంబడి నైరుతి బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం విస్తరించి ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపింది.ఆదివారం ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురుస్తాయని అంచనా వేసింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ములుగు, భప్తప్రాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. బుధశారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

### గాజాలో శాంతి ప్రక్రియకు ముందడుగు

న్యూఢిల్లీ ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న యుద్ధం ముగింపునకు కీలక ముందడుగు పడింది. గాజాలో శాంతి నెలకొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతిపాదించిన 20 సూత్రాల ఫార్ములాను హమాస్ అంగీకరించింది. ఈ తాజా పరిణామాలను భారత్ స్వాగతించింది. గాజాలో శాంతి ప్రయత్నాలకు ట్రంప్ నాయకత్వాన్ని ప్రధాని మోదీ అభినందించారు.
గాజాలో శాంతి ప్రయత్నాల్లో నిర్ణయాత్మక పురోగతి సాధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వాన్ని స్వాగతిస్తున్నట్లు మోదీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. బందీల విడుదలకు అంగీకారం కుదరడం శాంతిస్థాపన కు కీలక ముందడుగు అన్నారు. శాశ్వత, న్యాయమైన శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు భారత్ ఎప్పుడూ గట్టిగా మద్దతు ఇస్తుందన్నారు. గాజా యుద్ధం ఆపేందుకు ట్రంప్ చేసి ప్రతిపాదనలు తొలుత ఇజ్రాయెల్ అంగీకరించింది. ఈ క్రమంలోనే హమాస్ తన అంగీకారం తెలపకపోవడంపై ట్రంప్ సీరియస్ అయ్యారు. అదివారం ఆరు గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) ఒప్పందం కుదుర్చుకోవాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హమాస్‌ను హెచ్చరించారు. దీంతో దిగొచ్చిన హమాస్.. బందీల విడుదలకు అంగీకరించింది. అయితే, ప్రతిపాదనలోని కొన్న విషయాలపై ఇంకా చర్చలు జరపాల్సి ఉందని పేర్కొంది. హమాస్ ప్రకటన నేపథ్యంలో గాజాపై దాడులు చేయొద్దంటూ ఇజ్రాయెల్‌కు ట్రంప్ సూచించారు.

## జంట జలాశయాలకు భారీగా వరదనీరు

హైదరాబాద్: ఎగువనుంచి వరద రావడంతో జంటజలాశయాలకు మరోమారు భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. దీంతో జలమండలి అధికారులు జంట జలాశయాల నుంచి భారీ మొత్తంలో నీటిని విడుదల చేస్తున్నారు. ఇటీవల వర్షాల కారణంగా వాతావరణ శాఖ మరోసారి ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. దీంతో అప్రమత్తమైన జలమండలి అధికారులు జంట జలాశయాలను పరిశీలించి, అవసరమైతే ముందస్తుగా నీటిని విడుదల చేయమని ఆదేశాలు స్వీకరించారు. ఎగువ నుండి ఉస్మాన్ సాగర్‌కు 300 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతున్నప్పటికీ, 3 గేట్లను తెరిచి 2028 క్యూసెక్కుల నీటిని మూసిలోకి వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. హిమాయత్ నగర్ ప్రాంతానికి 400 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా, 2 గేట్లను మూడు ఫీట్లు తెరిచి 2000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జంట జలాశయాల నుంచి కలిపి 5000 క్యూసెక్కుల నీటిని జాగ్రత్తగా విడుదల చేయాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి నిర్ణయించారు. అధికారులు ఎప్పటికప్పుడు వరద పరిస్థితులను అంచనా వేస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. వర్షాల కారణంగా జలాశయాల్లో నీటి స్థాయి పెరుగుతున్న సమయంలో, ముందస్తు జాగ్రత్తల ద్వారా వరదల దెబ్బలు తగ్గించవచ్చని జలమండలి అధికారులు చెబుతున్నారు. పలు ప్రాంతాల ప్రజల భద్రత కోసం నిరంతరం గేట్ల నియంత్రణ, నీటి విడుదలలను సమీకరించడం జరుగుతుంది.

## చెల్లని బిసి జివోతో కాంగ్రెస్ ఎన్నికల ప్రకటన

జనగామ: చట్టపరంగా చెల్లని జీఓ తెచ్చి స్థానిక సంస్థల ఎన్నికల ప్రకటన చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేయాలని చూస్తోందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలంలోని హరిపిరాల, వెలికట్టే గ్రామాల్లో శనివారం నిర్వహించిన ఎంపీటీసీ క్లస్టర్ సమావేశాలకు ఎర్రబెల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ బాకీ కార్డులను విడుదల చేసి, ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..
ప్రభుత్వానికి నిజంగా ధైర్యం ఉంటే ఎన్నికల పక్రియను వేగవంతం చేయాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి తన శిష్యుడేనని, కానీ బ్రోకర్ రాజకీయాలు ఆడుతున్నట్లు దుయ్యబట్టారు. మూడుసార్లు గెలవకపోయినా బ్రోకర్ పనులు చేస్తూ ముఖ్యమంత్రి అయ్యాడన్నారు.రెండు సంవత్సరాల క్రితం జరగాల్సిన స్థానిక సంస్థల ఎన్నికలను తరచూ వాయిదా వేస్తూ గ్రామ పంచాయతీలను నిర్వీర్యం చేసినట్లు తెలిపారు. హైకోర్టు గడువు ఒత్తిడిలోనే ప్రభుత్వం బీసీలపై మొసలి కన్నీరు కారుస్తూ రాజ్యాంగబద్ధం కానీ జీఓను తెచ్చిందన్నారు. బీసీ సంఘాలు, రాజ్యాంగ నిపుణులు కూడా ఈ జీఓ చెల్లదని చెబుతున్నా, ప్రభుత్వం నోరు మెదపకపోవడం వెనుక దాగివున్న మతలబు ఏంటని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల ప్రకటన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తప్పా మరే ఒక్క మంత్రి, ఎమ్మెల్యే ఎన్నికలపై మాట్లాడక పోవడం కాంగ్రెస్ లోపాలను బయట పెడుతోందన్నారు. ఎన్ని సర్వేలు చేయించినా తీవ్ర ప్రజా వ్యతిరేకత కాంగ్రెస్‌పై ఉందని తెలుసుకున్న రేవంత్ రెడ్డి ఇప్పుడు మోసపూరిత పద్ధతులు అవలంబిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత 22 నెలల్లో ప్రజలకు ఎంత బాకీ పడిందో స్పష్టంగా చూపించేందుకు బీఆర్ఎస్ పార్టీ రూపొందించిన 'కాంగ్రెస్ బాకీ కార్డులను' ఇంటింటికి పంపిణీ చేయాలని పార్టీ శ్రేణులను సూచించారు.

# ఆరునెలల్లో టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేయాలి



హైదరాబాద్: బిఆర్ఎస్ హయాంలో గతంలో టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాన్ని కేసీఆర్ తలపెట్టారని మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. నిర్మాణ పనులను రేవంత్‌రెడ్డి సర్కార్ నత్తనడకన చేస్తోందని విమర్శించారు. కొత్తపేటలో టిమ్స్ భవనాలను పార్టీ ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్‌రెడ్డి, వివేకానంద, కాలేరు వెంకటేశ్‌తో కలిసి పరిశీలించారు. పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడతూ.. తమ ప్రభుత్వం ఉండి ఉంటే.. ఇప్పటికే టిమ్స్ పూర్తయ్యేదని చెప్పారు. రాజకీయాలను పక్కనపెట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. రేవంత్‌రెడ్డి సర్కారులో ఆరోగ్యశ్రీ ఆసుపత్రులకు బకాయిలు పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తీసుకొచ్చిన మంచి పనులు ఆపాలనే ఆలోచనలో సీఎం ఉన్నారని దుయ్యబట్టారు. ఆరు నెలల్లోపు టిమ్స్ ఆసుపత్రి నిర్మాణాలు పూర్తి చేయాలని.. లేదంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ నగరానికి నలు దిక్కులా నిర్మాణంలో ఉన్న టిమ్స్ ఆస్పత్రి భవనాలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరు నెలల్లోపు ఆస్పత్రులు పూర్తి చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హరీశ్‌రావు హెచ్చరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మాణం మొదలుపెట్టిన కొత్తపేట టిమ్స్ ఆస్పత్రిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పరిశీలించారు. నిర్మాణ పనుల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎందుకు రెండు సంవత్సరాల నుండి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం కాలేదు. ఆనాడు మేము భూసేకరణ చేసి, టెండర్లు పిలిచి, డిజైన్లు పూర్తి చేసి, 6 అంతస్తుల భవన నిర్మాణం పూర్తి చేసాము.. కానీ ఈ ప్రభుత్వం రెండేళ్లలో 5 ఎ÷-లోర్లు మాత్రమే వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉండి ఉంటే ఈ ఆసుపత్రి గత ఏడాదే ప్రారంభమయ్యి ప్రజలకు సేవలు అందించేది. ఎక్కడ కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి పేరు వస్తుందో అని కావాలనే ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని స్లో చేస్తున్నారు. ముందు చూపు లేని మంద బుద్ధి కలిగిన నాయకులు కాంగ్రెస్ నాయకులు అని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో మహేశ్వరం నియోజకవర్గంలో రూ.176 కోట్లతో మెడికల్ కాలేజీ, 500 పడకల ఆసుపత్రిని కట్టడానికి జీవో ఇచ్చాం. 27-09-2023 నాడు నేను, సబితక్క కలిసి వెళ్ళి ఆ మెడికల్ కాలేజీకి, 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన కూడా చేశాం. కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మెడికల్ కాలేజీని, 500 పడకల ఆసుపత్రిని రద్దు చేసి ఎల్బీ నగర్ టిమ్స్‌లో విలీనం చేశారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవరంలో రూ.182 కోట్లతో ఇంకో మెడికల్ కాలేజీని కట్టాలని కేసీఆర్ జీవో ఇస్తే, ఈ ప్రభుత్వం అది రద్దు చేసి అల్వాల్ టిమ్స్‌లో కలిపారు. మేడ్చల్ జిల్లాలో ఒక్క మెడికల్ కాలేజీ లేకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అన్యాయం చేసింది అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరోగ్యశ్రీని రూ. 10 లక్షలకు పెంచాను అంటావు.. ఇవాళ ఆసుపత్రుల వాళ్ళ మేము ఆరోగ్యశ్రీ కింద వైద్యం చేయము బంద్ చేస్తాము అని చెప్తున్నారు. నీ పాలన ఎలా ఉంది అంటే.. కాలేజీలు బంద్ చేస్తామని ప్రైవేట్ కాలేజీలు, ఆసుపత్రులు బంద్ చేస్తామని ప్రైవేట్ ఆసుపత్రులు చెప్తున్నాయి. ఆరోగ్యశ్రీకి కేసీఆర్ ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు నిధులు ఇచ్చి మంచి వైద్యం అందించాము.. కానీ నువ్వు వచ్చి రూ.1400 కోట్లు ఆరోగ్యశ్రీ కింద బకాయి పెట్టావు. ఇప్పటికైనా ఆరోగ్యశ్రీ నిధులు విడుదల చేసి.. పేదలకు వైద్యం అందే లాగా

# నక్సల్స్‌తో చర్చల ప్రసక్తే లేదు



రాయ్‌పూర్: నక్సల్స్‌తో కేంద్రం చర్చలు జరిపే ప్రసక్తే లేదని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మరోసారి స్పష్టం చేశారు. వారంతా లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్ లోని జగదల్పూర్‌లో శనివారం నాడు జరిగిన ర్యాలీలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని, కేంద్రం ప్రకటించిన పునరావాస పాలసీని అందిపుచ్చుకోవాలని సూచించారు.
బస్తర్ ప్రాంతంలో శాంతికి విఘాతం కలిగించే ఎలాంటి చర్యలకైనా మావోయిస్టులు పాల్పడితే భద్రతా బలగాలు గట్టి జవాబిస్తాయని ఆయన హెచ్చరించారు. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 'రెడ్ టెర్రర్'కు ముగింపు పలికేందుకు కేంద్రం కృతనిశ్చయంతో ఉందని చెప్పారు. మావోయిస్టులతో ఇక ప్రభుత్వం ఎటువంటి చర్చలు జరపదని..ఆయుధాలు వదిలేసి లొంగిపోయేందుకు ముందుకు వస్తే స్వాగతిస్తామన్నారు. ఆ విధంగా లొంగిపోయిన వారందరికీ ప్రభుత్వం నుంచి అందాల్సిన వివిధ ప్రయోజనాలు అందిస్తామని..పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. బస్తర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన హోంమంత్రి 2026 మార్చి 31 నాటికి దేశం మావోయిస్టు రహితంగా
మారుతుందని పునరుద్ఘాటించారు. మావోయిస్టులు తమతో చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారని.. ఇప్పుడు వారితో మాట్లాడడానికి ఏముందని ప్రశ్నించారు. బస్తర్ అంతటా ఉన్న మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో ఆయుధాలతో శాంతికి విఘాతం కలిగించే వారికి భద్రతా దళాలు తగిన సమాధానం ఇస్తాయని మావోయిస్టులను హెచ్చరించారు. గ్రామాల అభివృద్ధిని మావోయిస్టులు అడ్డుకోలేరని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్ అభివృద్ధి కోసం రూ.4లక్షల కోట్లకు పైగా నిధులు కేటాయించిందని..భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. కొందరు వ్యక్తులు వాళ్లతో (నక్సల్స్) చర్చలు జరపాలంటూ మాట్లాడుతున్నారు. మళ్లీ చాలా స్పష్టంగా చెబుతున్నా. ఇటు ఛత్తీస్‌గఢ్‌లోనూ, అటు కేంద్రంలోనూ అధికారంలో ఉన్న మా రెండు ప్రభుత్వాలు బస్తర్‌తోపాటు నక్సల్ ప్రభావిత ప్రాంతం మొత్తాన్ని అభివృద్ధి చేసేందుకు కట్టుబడి ఉన్నాం' అని అమిత్‌షా అన్నారు. తాము ఎంతో ఆకర్షణీయమైన లొంగుబాటు పాలసీని తెచ్చామని, నక్సల్స్ ఆయుధాలు వీడి లొంగిపోవాలని కోరారు. అలా కాకుండా బస్తర్ ప్రాంతంలో శాంతికి భంగం కలిగిస్తే సాయుధ బలగాలు, సీఆర్‌పీఎఫ్, రాష్ట్ర పోలీసులు తీవ్రంగా ప్రతిఘటిస్తాయని హెచ్చరించారు. బస్తర్ ప్రాంత అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అమిత్‌షా ప్రశంసించారు. గత పదేళ్లలో ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి రూ.4 లక్షల కోట్లకు పైగా కేంద్రం కేటాయించిందని, రాష్ట్రంలోని గిరిజనుల కోసం పలు పథకాలను బీజేపీ ప్రారంభించిందని చెప్పారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజలు 'స్వదేశీ'కి కట్టుబడితే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఇండియా నిలుస్తుందని, దీనిని ఎవరూ అడ్డుకోలేరని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ ఇటీవల జీఎస్‌టీ రేట్లు తగ్గించడం ద్వారా ఎంతో ఉపశమనం కలిగించారని, స్వదేశీ సంస్కృతికి మనమంతా కట్టుబడితే దేశ ఆర్థిక వ్యవస్థ

# మరోమారు హైడ్రా దూకుడు




హైదరాబాద్: భాగ్యనగరంలో హైడ్రా అధికారుల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. వరుసగా అక్రమ నిర్మాణాలపై హైడ్రా అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. శనివారం కొండాపూర్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. కొండాపూర్‌లోని బిక్షపతి నగర్‌లో అక్రమ నిర్మాణాలను కూల్చివేసారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నారు హైడ్రా సిబ్బంది. భారీ పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు మీడియాని పోలీసులు అనుమతించడం లేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే మీడియాను, స్థానికులను పోలీసులు అడ్డుకుంటున్నారు. కోర్టు ఆదేశాలతో హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో హైడ్రా భారీగా కూల్చివేతలు చేపట్టింది. ఆర్టీఏ కార్యాలయం పక్కన భిక్షపతి నగర్‌లో ఉన్న 36 ఎకరాల ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను హైడ్రా సిబ్బంది తొలగించారు. భారీ పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేతలు చేపట్టారు. కూల్చివేతల వద్దకు ఎవరినీ అనుమతించలేదు. రెండు కిలోమీటర్ల దూరంలోనే బారికేడ్లను ఏర్పాటు చేసి స్థానికులను అడ్డుకున్నారు. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారు. ఈ విషయమై హైకోర్టు తీర్పు మేరకు హైడ్రా ఆక్రమణల తొలగింపును చేపట్టింది. తాత్కాలిక షెడ్లను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. చుట్టూ కంచె వేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. సర్వే నంబర్ 59లోని ఈ భూముల విలువ రూ.3,600 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. మరోవైపు 60 ఏళ్లుగా తమ అధీనంలో భూములున్నాయని రైతులు చెబుతున్నారు. హైదరాబాద్ నగరంలోని కొండపూర్ లో ప్రభుత్వ భూమిలో ఆక్రమణలను హైడ్రా అధికారులు తొలగించడం ద్వారా . దాదాపు 3600 కోట్ల రూపాయల విలువ చేసే 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలోని కొండాపూర్ ఆర్టీఏ కార్యాలయానికి సమీపంలోని సర్వే నంబర్ 59లో 36 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంత మంది కబ్జా చేశారని హైడ్రా తెలిపింది. దీనిపై గతంలో రైతులకు అనుకూలంగా రంగారెడ్డి జిల్లా సివిల్ కోర్టు తీర్పు ఇచ్చింది. రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పును హైకోర్టులో తెలంగాణ ప్రభుత్వం సవాల్ చేసింది. దీంతో ఉన్నత న్యాయస్థానం సర్కార్ కి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఆ 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదే అని తేల్చి చెప్పింది. హైకోర్టు తీర్పు మేరకు శనివారం ఉదయం నుంచి కొండాపూర్ లోని బిక్షపతి నగర్ ప్రభుత్వ భూమిలో ఉన్న ఆక్రమణల తొలగింపును భారీ పోలీస్ బందోబస్తు మధ్య హైడ్రా సిబ్బంది చేపట్టింది. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించింది. ఈ భూమిని కొంతమంది కబ్జా చేశారని హైడ్రా అధికారులు తెలిపారు. అయితే, గతంలో రైతులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది రంగారెడ్డి కోర్టు. రంగారెడ్డి కోర్టు తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేసింది ప్రభుత్వం. ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది హైకోర్టు. 36 ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని తేల్చింది హైకోర్టు. హై కోర్టు తీర్పు మేరకు శనివారం ఆక్రమణల తొలగింపును చేపట్టామని హైడ్రా అధికారులు చెప్పుకొచ్చారు. తాత్కాలిక షెడ్డులను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటున్న వారిని ఖాళీ చేయించామని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైదరాబాద్‌లో గత కొన్నేళ్లుగా అక్రమ నిర్మాణాలు భారీ స్థాయిలో వెలిశాయి. కొంతమంది అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. యథేచ్ఛగా అక్రమార్కులు నిబంధనలని ఉల్లంఘిస్తున్నారు. అక్రమ నిర్మాణాలతో పలు ప్రాంతాలు వర్షాకాలంలో వరదలకు గురవుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ సమస్యపై హైడ్రా అధికారులకు ఫిర్యాదులు వస్తోండటంతో చర్యలు చేపట్టారు.

# జనహృదయనేతకు జననీరాజనం.

ఉదయం న్యూస్ వనపర్తి



పుట్టినరోజు వేడుకల్లో ఉప్పొంగిన ప్రజాభిమానం.భారీ కాన్వాయ్ తో స్వాగతం పలికిన బి.ఆర్.ఎస్ శ్రేణులు నీళ్ల నిరంజనుడి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు. గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి లి 67వ జన్మదినం అత్యంత కోలాహలంగా, నాయకుల ,కార్యకర్తల ,అభిమానుల ,శ్రేయోభిలాషుల అభినందనలు శుభాకాంక్షలతో నిరంజన్ రెడ్డి స్వగృహం సందడిగా మారింది. భారీ కాన్వాయ్ తో ఇంటికి చేరుకున్న గౌరవ నిరంజన్ రెడ్డి గారు యువత అధ్యక్షులు సూర్యవంశం.గిరి,చిట్యాల.రాము, సునీల్ వాల్మీకి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం ప్రారంభించి సర్వమత ప్రార్థనల నడుమ వేదపండితుల,మతపెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు.అభిమాని మోహన్ ఆపిల్ పండ్లతో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ ఆధ్వర్యములో ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. నాగవరం గ్రామములో లిగౌరవ నిరంజన్ రెడ్డి రక్తదాన శిబిరం ప్రారంభించారు. అభిమానులు శ్రేయోభిలాషులు నాయకులు బాణసంచా కాల్చి శాలువాలు, నిలువెత్తు పూలదండలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,గంధం.పరంజ్యోతి, జోహెబ్ హుస్సేన్ ఘనపూర్ నాయకులు లక్ష్మారెడ్డి,రాళ్ళ.కృష్ణయ్య,వనపర్తి మండల నాయకులు కె.మాణిక్యం, వెంకట్ రావు, మాధవ్ రెడ్డి,ధర్మా నాయక్,సాయి యాదవ్,పెద్దమందడి నాయకులు రఘుపతి రెడ్డి,వేణు యాదవ్,మోహన్ యాదవ్,సేనాపతి,పెబ్బేరు నాయకులు ఎద్దుల. కరుణశ్రీ,వనం.రాములు,దిలీప్ రెడ్డి,గోపాల్ పేట నాయకుల బాలరాజు, చంద్రశేఖర్,శ్రీనివాస్,కె.భాస్కర్,మతీన్,మాన్య నాయక్ ఎదుల నాయకులు రమేష్,రాజారెడ్డి,అబ్దుల్లా రెవల్లి నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఇంటి కల నెరవేరాలంటే నిరుపేదలు ఎన్నాళ్లు ఎదురు చూడాలి....



ఉదయం న్యూస్ వనపర్తి

ఎలక్షన్లలో హామీలు.. ఆ తరువాత ఎదురుచూపులేనా?అనర్హులకు ఇందిరమ్మ ఇల్లు తొలగించి గుడిసెలున్న నిరుపేదలకు ఇవ్వండి.జిల్లా కలెక్టర్ , వనపర్తి ఎమ్మెల్యే ..అఖిలపక్ష ఐక్యవేదిక వినతి.పెద్దమందడి మండలం మోజెర్ల గ్రామపంచాయతీ పరిధిలోని నిరుపేదల పిలుపుమేరకు వారి గుడిసెలను సందర్శించిన ఐక్యవేదిక.ఈ సందర్భంగా ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, పెద్దమందడి మండల అధ్యక్షులు నక్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూ,20, 30 సంవత్సరాలుగా ఇక్కడే గుడిసెలు వేసుకుని జీవిస్తున్న బుడగజంగాలు (సంచార జాతి యాదవులు) ఓటు హక్కు ఉంది, అక్కడ అడ్రస్ లో ఆధార్ కార్డు ఉండి జీవిస్తున్నా, వారిని పట్టించుకునే నాధుడులేడనీ, ప్రతి ఎన్నికల ముందు నాయకులు వచ్చి ఎలక్షన్లో ఓటు వేయండి... మీకు ఇల్లు ఇస్తామని చెప్తూ, కాలం గడుపుతున్నారే తప్ప వారికి ఇండ్లు ఇవ్వడం లేదని, ఒకరు డబల్ బెడ్ రూమ్ అని, ఇంకొకరు ఇందిరమ్మ ఇల్లు అని ఆశ చూపుతున్నారే గాని ఇల్లు ఇవ్వడంలేదని, అక్కడ వరదలు వచ్చిన సమయంలో గుడిసెలు కొట్టుకుపోయి, వస్తువులన్నీ కొట్టుకుపోయాయి, చిన్న పిల్లలు కూడా కొట్టుకొని పోయిన సమయంలో వారిని రక్షించుకున్నారు. ఆ సమయంలో నాయకులు వచ్చి పరమార్శ చేశారే కానీ వారికి స్థిర నివాసం ఏర్పాటు చేయలేకపోయారని, ఎమ్మెల్యే కలెక్టర్ వెంటనే కల్పించుకుని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ యాదవ్, నక్క కృష్ణ యాదవ్, వెంకటేశ్వర్లు, రామస్వామి, బొడ్డుపల్లి సతీష్, నాగరాజు, రమేష్ యాదవ్,జానంపేట ఆంజనేయులు, ఎద్దుల నరసింహ, ఎద్దుల బాలయ్య, ఆవుల గోపాల్, ఆవుల నర్సమ్మ, ఎద్దుల వెంకటేష్, ఎద్దుల రాములు, ఎద్దుల శీను, తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతన సలహా మండలి కార్పొరేషన్ డైరెక్టర్ గా కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి:

ఉదయం న్యూస్ శిరివెళ్ల





శిరివెళ్ళ:-మండలం బోయిలకుంట్ల గ్రామానికి చెందిన టిడిపి మండల కన్వీనర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి కి ఏపీ కనీస వేతన సలహా మండలి కార్పొరేషన్ డైరెక్టర్ గా ఎంపికయ్యారు కనుగా ఈ సందర్భంగా ఆయనను కలిసిన టిడిపి నాయకులు నీటి సంఘం అధ్యక్షుడుకమతం లక్ష్మిరెడ్డి కమతం పుల్లారెడ్డి మాజీ సర్పంచ్
యూత్ లీడర్ ఎదుర్ల సూరి సత్తార్ నాగిరెడ్డి డాక్టర్ మద్దిలేటి హుస్సేన్ అప్ప పకీరయ్య రామగురప్ప బుగ్గన లింగమయ్య కార్యక్రమంలో కార్యకర్తలు జిక్కి రాజు బాలన్న ఓబులేసు
అభినందించారు.

# ప్రజా రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకం.

రాయచోటి, అక్టోబర్ 04:ఉదయం ప్రతినిధి)




గ్రామాలు మరియు పట్టణాల ప్రజా రవాణా వ్యవస్థలో ఆటో డ్రైవర్ల పాత్ర కీలకమని విద్యార్థి దశలో ఆటో డ్రైవర్లతో ఏర్పడిన భావోద్వేగ బంధాన్ని మరిచిపోలేనని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మదనపల్లె లోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, మదనపల్లి సబ్ కలెక్టర్ కళ్యాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు 15వేల రూపాయల ఆర్థిక సాయం అందించడంలో భాగస్వామి కావడం చాలా ఆనందంగా ఉందన్నారు. పశ్చిమ దేశాలలో బస్సులు మెట్రో ట్రైన్ లాంటి ప్రజా రవాణా వ్యవస్థ ఎక్కువగా ఉపయోగంలో ఉంటుందని భారత దేశంలో జనాభా ఎక్కువగా ఉండటం వలన ప్రజా రవాణా సరిపోదన్నారు. అందువల్లే ఆటోలు క్యాబ్ ల అవసరం చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. పట్టణాలలో సేవలందించడమే కాకుండా గ్రామాలను పట్టణాలను కలిపే కీలకమైన పాత్రను ఆటో డ్రైవర్లు పోషిస్తున్నారని పేర్కొన్నారు. తాను సివిల్ సర్వీసెస్ పరీక్షకు ప్రిపేర్ అయ్యేటప్పుడు మరియు ఇంటర్వ్యూకి వెళ్లేటప్పుడు ఆటో డ్రైవర్ల ద్వారా తీసుకున్న సహాయాన్ని ఎప్పటికీ మర్చిపోలేనన్నారు. విద్యార్థిగా ఉన్న సమయంలో ఎంతోమంది ఆటో డ్రైవర్లతో భావోద్వేగమైన సంబంధాలు తనకు ఉన్నాయని పేర్కొన్నారు. ఇంటర్వ్యూకి వెళ్లే సమయంలో ఆటోలో వెళుతుండగా తన ఆందోళనను ఆటో డ్రైవర్ గుర్తించి ఇంటర్వ్యూ బాగా జరుగుతుంది సార్ అని చెప్పి మానసికంగా ధైర్యాన్ని ఇచ్చిన ఆటో డ్రైవర్ను మరచిపోలేనన్నారు. ఆటో డ్రైవర్లకు ఈరోజు అందించే 15000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబాల అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తున్నామని, జీఎస్టీ 2.0 ద్వారా ఆటో డ్రైవర్లకు ఆటో మెయింటెనెన్స్ ఖర్చు తగ్గిందని తెలిపారు. అన్నమయ్య జిల్లావ్యాప్తంగా మొత్తం 8835 లబ్ధిదారులకు 13.25 కోట్ల రూపాయల నగదు జమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ.టిడిపి ప్రభుత్వం మాత్రమే ప్రజల సంక్షేమం గురించి ఆలోచిస్తుందన్నారు. గతంలో పేదలందరికీ ఇళ్ల పథకంలో కేవలం కేంద్ర ప్రభుత్వం అందించే సహాయాన్ని మాత్రమే ప్రజలకు ఇచ్చే వారిని ప్రస్తుత ఎన్ డి ఏ ప్రభుత్వం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాయన్నారు.ఈరోజు అమలు చేస్తున్న ఆటో డ్రైవర్ల సేవలో పథకం సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో లేదని అయినప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఈ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. నారా లోకేష్ గారు విద్యావ్యవస్థలో సమూల మార్పులు చేశారని ఇంటర్మీడియట్ విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఏ చిన్న సమస్య లేకుండా మెగా డీఎస్సీ ని పూర్తి చేశారన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటోడ్రైవర్లకు 15వేల రూపాయల నగదును నందివడం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని వారి ఆత్మగౌరవాన్ని పెంచడం అన్నారు. లబ్ధిదారులకు సమస్య ఉంటే వారి సమస్యను రవాణా శాఖ దృష్టికి తీసుకురావచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రమీల రవాణా శాఖ అధికారులు మరియు సిబ్బంది మదనపల్లి నియోజకవర్గ ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.అలాగేవ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధకం పై ఆధారపడిన రైతులందరూ జిఎస్టి 2.0 ద్వారా చేకూరే లబ్ధిని వినియోగించుకోవాలని, అన్ని వర్గాల ప్రజలకు జీఎస్టీ 2.0 ద్వారా చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకే సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం కోల్పోయే 8 వేల కోట్ల రూపాయలు ప్రజలకు ఆదా అవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. గుర్రంకొండ లోని ఎంపీడీవో కార్యాలయంలో... వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధకం రంగాలకు సంబంధించిన ఫర్టిలైజర్లు, ట్రాక్టర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, బయో పెస్టిసైడ్స్, తదితర వస్తువులపై జిఎస్టి 2.0 అమలు అనంతరం రైతులకు చేకూరే లబ్ధిపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు.. ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూజిఎస్టి 2.0 ద్వారా అన్ని వర్గాల ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లుగా పేర్కొన్నారు. ఒక దేశం ఒక పన్ను అనే సిద్ధాంతంతో రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో 2017లో జీఎస్టీని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన తరువాత అతిపెద్ద ఆర్థిక సంస్కరణ జీఎస్టీ 2.0 అని, దీని ద్వారా 99% వస్తువులకు ధరలు తగ్గుతాయని పేర్కొన్నారు. వ్యక్తిగత ఆదాయపు పన్ను కట్టే వారే కాకుండా సమాజంలోని ప్రతి ఒక్కరు.బిస్కెట్ నుండి పెద్ద వాహనాల కొనుగోలుదారులు మరియు సేవలు వినియోగించుకునే వారందరూ జిఎస్టి పన్నును కడతారని జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలందరికీ లబ్ధి చేకూరుతుందన్నారు. గతంలో 18 లేదా 12 శాతం జీఎస్టీ ఉన్న వస్తువులకు 5 శాతం లేదా 0 శాతం జీఎస్టీ అమలవుతుందన్నారు. తగ్గిన జీఎస్టీ రేట్ల ద్వారా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 8000 కోట్ల రూపాయలు ఆదాయం తగ్గుతుందని అయితే ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సంస్కరణకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతున్న ఈ ఆదాయం ప్రజల చేతుల్లో మిగిలి వారందరికీ లబ్ధి చేకూరనుందని అన్నారు. ప్రజలకు చేకూరే లబ్ధిపై అవగాహన కల్పించేందుకు నెలరోజులపాటు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. ఒక్కొ వారం ఒక్కొ ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని ఈ వారం వ్యవసాయ పరికరాలు ఉద్యాన పంటలకు ఉపయోగించుకునే పరికరాలు, ట్రాక్టర్లు, వంటి వస్తువులపై రైతులకు ఏ విధంగా లబ్ధి చేకూరుతుందో తెలియజేయడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. మూడో వారంలో మానవ వనరులకు జీఎస్టీ 2.0 ఏ విధంగా ఉపయోగపడుతుంది నాలుగో వారంలో పర్యాటకం వంటి వాటిపై ఖర్చు పెట్టే వారికి ఏ విధంగా లభించే కోరుతుందో తెలియజేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఇంటింటికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయన్నారు. వ్యాపారస్తులు నూతన రేట్లకే వస్తువులు మరియు సేవలు అమ్మాలని పాత రేట్లతో అమ్మితే వినియోగదారులు 1915 కు ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చున్నారు. జీఎస్టీ 2.0 ప్రజలందరూ తెలుసుకొని వారి కుటుంబ సభ్యులకు మరియు ఇతరులకు దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి, ఉద్యానవన శాఖ అధికారి, సూక్ష్మ నీటిపారుదల శాఖ అధికారి, జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ తదితరులు వారి శాఖలకు సంబంధించి వివిధ రకాల వస్తువులు మరియు సేవలు వినియోగంపై జిఎస్టి 2.0 వల్ల కలిగే లబ్ధిని ప్రజలకు వివరించారు. గుర్రంకొండ మండల ప్రెసిడెంట్ మాట్లాడుతూ రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం జీఎస్టీ రేట్లు తగ్గించిందని తగ్గిన జిఎస్టి రేట్లను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, గుర్రంకొండ మండల తాసిల్దార్, ఎంపీడీవో, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి




## జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్ల 90 వేల రూపాయలు నగదు జమజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల, ప్రతినిధి ఉదయం న్యూస్

స్వశక్తితో జీవనం సాగించే ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యాన్ని, కుటుంబాన్ని కాపాడుకుంటూ పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సూచించారు. నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాలులో రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆటో డ్రైవర్ల సేవలో" కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఉప రవాణా అధికారి శివారెడ్డి, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా "ఆటో డ్రైవర్ల సేవలో" పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకం కింద ఆటో డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 2,90,669 మంది ఆటో డ్రైవర్లకు రూ.436 కోట్లు, నంద్యాల జిల్లాలో 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్లు 90 వేల రూపాయల నగదు నేరుగా ఖాతాల్లో జమ చేయబడ్డాయని తెలిపారు. అర్హులైన వారు జాబితాలో లేకపోతే వారిని చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆధార్ లేదా బ్యాంక్ ఖాతా అనుసంధాన సమస్యల కారణంగా కొందరు అనర్హులుగా తేలిన అవకాశం ఉందని, వార్డు మరియు గ్రామ సచివాలయాల్లో ఫిర్యాదులు స్వీకరించి సరి చేసేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.నియోజకవర్గాల వారీగా నంద్యాల – 2,217 మంది, ఆళ్లగడ్డ – 1,294, బనగానపల్లె – 1,170, శ్రీశైలం – 1,654, పాణ్యం – 611, నందికొట్కూరు – 1,697, డోన్ – 1,363. మొత్తం 10,006 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 కోట్ల 90 వేల రూపాయలు జమ అయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఆటో డ్రైవర్లకు సరైన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా స్కూల్ విద్యార్థులను తరలించే ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. 40 సంవత్సరాలు దాటిన డ్రైవర్లు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, కార్మిక శాఖ లేదా ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో తక్కువ ప్రీమియం గల బీమా పొందాలని సూచించారు. ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సాహక మొత్తాన్ని ఆటో రిపేర్లు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్లకు వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.పేదల అభివృద్ధి దిశగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద నంద్యాల జిల్లాలో 2.16 లక్షల మంది లబ్ధిదారులకు రూ.92 కోట్లు అందజేయడం జరుగుతోందన్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి విద్యార్థికి రూ.15,000 చొప్పున అందజేయడం జరుగుతోందన్నారు. యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో భాగంగా డీఎస్సీ ద్వారా ఉమ్మడి జిల్లాలో 2,499 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడం జరిగిందని వివరించారు. రైతుల సంక్షేమం దిశగా ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని, పీఎం కిసాన్ పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ.20,000 పెట్టుబడి సాయం అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు రాకపోకల్లో అనేక సౌకర్యాలు కల్పించబడుతున్నాయని, జిల్లాలో 60 శాతం మహిళా ప్రయాణికులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు.

అనంతరం విజయవాడలోని సింగ్‌నగర్ మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ముఖ్యమంత్రి ప్రారంభించిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకం లైవ్ ప్రసారాన్ని హాజరైన వారు వీక్షించారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ స్వయంగా ఆటోలో టౌన్ హాల్ వరకు ప్రయాణించి ఆటో డ్రైవర్లతో మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో డీఎల్డీవో శివారెడ్డి, ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం "కూటమిపై" పోరుకు సిద్ధం

**అక్టోబర్ 7న ఛలో విజయవాడ జయప్రధానికి పిలుపు.**

**ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, సి.రామచంద్రారెడ్డి**



బద్వేలు ఉదయం ప్రతినిధి

విద్యారంగ, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వంపై పోరుకు సిద్ధమని ఫ్యాప్టో నేతలు మాదన విజయ కుమార్, జి.వి.సుబ్బారెడ్డి, చింతంరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ అక్టోబర్ 7వ తేదీ ఫ్యాప్టో ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించ తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సాయంత్రం బద్వేలులోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పాలకవర్గాలు ఘోరంగా విఫలమవుతున్నాయని ఆరోపించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తుందని ఆశించారన్నారు. అప్పటి ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీల ఇచ్చారని, ఆ హామీలను నిజమని నమ్మి, కూటమి ప్రభుత్వాన్ని గద్దెనెక్కిస్తే, ఉద్యోగుల అండదండలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని చెప్పిన కూటమి పెద్దలు అధికారంలోకి వచ్చి 16 మాసాలకు కావస్తున్నా కనీసం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. 2023 జూలై 1వ తేది నుండి 12వ పిఆర్సీని అమలు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ వైపుగా చర్యలు లేవన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ తన బాధ్యతలకు రాజీనామా చేసినప్పటికీ, నూతన చైర్మన్ ను నియమించడంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తక్షణం 12వ పిఆర్సీని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పిఆర్సీ అమలయ్యే వరకు 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెంచాల్సిన డి.ఎ లు సైతం అమలుకు నోచుకోవడం లేదని ఆరోపించారు. నాలుగు డిఏలు చెల్లింపులకు నోచుకోక పెండింగ్లో ఉన్నాయన్నారు. డి.ఎ లకు పెండింగ్ డి.ఏలు గా నామకరణం చేసిన ఘనత పాలకవర్గాలకే దక్కుతుందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన ఆరు మాసాలలోగా ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలన్నిటినీ చెల్లిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. కేవలం 7500 కోట్ల రూపాయల బకాయిలు మాత్రమే చెల్లించిందని, మిగతా 30 వేల కోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత లేదన్నారు. 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే ఉద్యోగులకు బకాయిలు చెల్లించాలని అసెంబ్లీ సాక్షిగా తప్పుడు ప్రకటనలు చేశారని ఆరోపించారు. తక్షణం పెండింగ్ డి.ఏ లతో పాటు, బకాయిల చెల్లింపులకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే విషయంలో కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.

దశాబ్దాల తరబడి పెండింగ్లో ఉన్న ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించడంలో పాలకవర్గాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదన్నారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యాశాఖలో నెలకొని ఉన్న అసంబద్ధాలను తొలగించాలని, 72, 73, 74 జీవోలను అమలు చేయాలని వారు కోరారు. హై స్కూల్ ప్లస్ పాఠశాలలలో ఉపాధ్యాయ నియమకాలు చేపట్టి, హై స్కూల్ ప్లస్ పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్లో ఉన్న కారుణ్య నియమాకాలను తక్షణమే చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు. కరోనా మహమ్మారీతో మరణించిన ఉద్యోగుల కుటుంబాలు కారుణ్య నియమాకాలకు నోచుకోక దుర్భర జీవితాలను గడుపుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగా ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలలో భాగస్వాములను చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తున్నారని వారు దుయ్యబట్టారు. ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని వారు డిమాండ్ చేశారు. 2010 కి ముందు నియమితులైన ఉపాధ్యాయులు సైతం టెట్ పరీక్ష ఉత్తీర్ణులు కావాలనే సుప్రీం తీర్పుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని కోరారు. ఈ సమస్యల సాధన కోసం ఫ్యాప్టో ఆధ్వర్యంలో అక్టోబర్ 7వ తేదీ విజయవాడలోని ధర్నా చౌక్ లో జరగబోయే ధర్నాలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్, ఎస్టీయూ, హెచ్ఎమ్ఎ సంఘాల నాయకులు కె.సుధాకర్, కె.శ్రీకాంత్, ఎం.సుబ్బరాయుడు, ఎస్.దేవానందం, రమేష్ రాజా, టి.శ్రీనివాసులు, గంజి పెంచలయ్య, ఎస్.మస్తాన్ వలి, ఎద్దు జకరయ్య, వెంకటసుబ్బయ్య, పి.చక్రపాణి, మునెయ్య, లాజరయ్య, కొండయ్య, శేషాద్రి, విజయ నర్సింహులు పాల్గొన్నారు.

## కేసీఆర్ మౌనం..కాంగ్రెస్ నేతలకు గుబులు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



తెలంగాణ రాజకీయాల్లో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రాజకీయ నైపుణ్యంతో,14 ఏళ్ల ఉద్యమంతో రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించారు.సీఎంగా పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ బాస్ క్రేజ్ని కాంగ్రెస్ తెచ్చుకోలేదు. గత ఎన్నికల్లో కేసీఆర్ పార్టీ ఓడినా పలు సీట్లు సాధించి ప్రజా మద్దతును ఇప్పటికీ కొనసాగిస్తోంది. రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, కెసిఆర్ మౌనంగా ఉన్నడు, బిఆర్ఎస్ కథ ముగిసింది.అని ప్రచారం చేస్తున్నాయి. కానీ వాస్తవానకి ఈ మౌనం వేనుక ఏదైనా ప్లాన్ ఉందా అనే గుబులు కాంగ్రెస్ నేతల్లో ఉందని విశ్లేషకులు అంటున్నారు.

## తెలంగాణ స్థానిక ఎన్నికలు పోటీకి అనర్హులు వీరే

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా ఈ నెల 9 నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్. పోటీకి అనర్హుల జాబితాను ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం. ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్వాడీ కార్యకర్తలు పోటీకి అనర్హులు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఈసీ, షెడ్యూల్ విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ సందడి నెలకొంది. ఈ నేపథ్యంలో ఎన్నికల బరిలో ఎవరు నిలబడొచ్చు, ఎవరు నిలబడకూడదనే దానిపై ఈసీ కీలక మార్గదర్శకాలను జారీ చేసింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ప్రకారం, ఈ నెల 9వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొత్తం ఎన్నికల ప్రక్రియను నవంబర్ నెలలోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. షెడ్యూల్ విడుదలైన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కోడ్, అమల్లోకి వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు ఉండాల్సిన అర్హతలను కూడా ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. నామినేషన్ల పరిశీలన నాటికి అభ్యర్థికి కనీసం 21 ఏళ్లు నిండి ఉండాలి. అంతేకాకుండా, వారు పోటీ చేస్తున్న వార్డు లేదా గ్రామ పంచాయతీ పరిధిలో ఓటరుగా నమోదై ఉండటం తప్పనిసరి. సర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఈ నిబంధనలు వర్తిస్తాయి.

**వీరంతా పోటీకి అనర్హులు**

పలువురిని పోటీకి అనర్హులుగా ప్రకటిస్తూ ఎన్నికల సంఘం జాబితా విడుదల చేసింది. ఈ జాబితా ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వ ఎయిడెడ్ సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది పోటీ చేయడానికి వీల్లేదు. వీరితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సేవకులు కూడా అనర్హులని స్పష్టం చేసింది. పార్లమెంటు లేదా అసెంబ్లీ చట్టాల ద్వారా ఏర్పడిన సంస్థల్లో పదవులు అనుభవిస్తున్న వారు కూడా ఎన్నికల బరిలో నిలబడరాదని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున, అక్రమ నగదు, మద్యం రవాణాను అడ్డుకునేందుకు అధికారులు గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

## మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారు

ఈరోజు వనపర్తి పట్టణంలోని మాజీ మంత్రివర్యులు స్వగృహం నందు కెసిఆర్ గారి సైనికుడు,జన హృదయ నేత రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు గారు వారికి పూలే బొకే ఇచ్చి,శాలువతో ఘనంగా సత్కరించి,జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు,అమరవాయి కృష్ణారెడ్డి,పటేల్ జనార్ధన్ రెడ్డి,బీచుపల్లి,రాజారెడ్డి,మోనేష్, వెంకటేష్ నాయుడు,శ్రీరాములు, మద్దిలేటి,తిమ్మప్ప గౌడ్,పూడూరు అంజి,చిన్న యాదవ్, గోవర్ధన్, రాము మరియు పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు ఉన్నారు..

## సమరానికి సై.స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటుదాం.

ఉదయం న్యూస్ వనపర్తి.





అవకాశం వేరు.ఆత్మసంతృప్తి వేరు. ప్రజల గుండెల్లో నిలిచినవాడే నిజమైన నాయకుడు. టార్చ్ లైట్ వేసి వెదుకుతున్నారు కె.సి.ఆర్ ఏడ అని కారు గుర్తుకు ఓటు వేద్దామని. భవిష్యత్తు మనది... భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలులుద్దాం. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి.మాజీ మంత్రి. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో జిల్లా పార్టీ కార్యాలయంలో ఉమ్మడి పెబ్బేరు మండలం బి.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశములో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు నిత్యచైతన్యవంతులు అని వాళ్లకు అన్ని తెలుసు అని మన సేవాభావం,మన ప్రవర్తన,ప్రజల కోసం పోరాడే స్ఫూర్తి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండి మనల్ని ఆదరిస్తారని అన్నారు. ఎన్నికలలో డబ్బులు ప్రధానం కాదని ప్రజా సమస్యల పట్ల పోరాడే మనస్తత్వం ఉండాలని హితోపదేశం చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన ఆశయంతో పాటు ప్రజలలో చైతన్యం తెచ్చి డబ్బు ప్రభావం తగ్గించాల్సిన బాధ్యత కూడా మనది అని అన్నారు.

**మీ అభ్యర్థిని మీరే నిర్ణయించండి.**

ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకొనే వ్యక్తులను గుర్తించండి. మీ అభిప్రాయాన్ని గౌరవించే బాధ్యత నేను తీసుకుంటాను అని నాయకులకు, కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా పార్టీ ఆద్యక్షులు గట్టు యాదవ్,మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు వనం.రాములు, వెంకటస్వామి,పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి,వైస్ చైర్మన్ కరేస్వామి,మాజీ జెడ్.పి.టి.సి పెద్దింటి.వెంకటేష్,విశ్వరూపం,హరిశంకర్ నాయుడు,మాజీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంకాలమ్మ గుడినీ సందర్శించిన బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు ఉదయం ప్రతినిధి

మన్యం వారి పల్లె గ్రామంలో నిర్మాణంలో ఉన్న శ్రీ అంకాలమ్మ తల్లి గుడిని బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధా బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ కె.వి రమణారెడ్డి అట్లూరు మండల మాజీ మండల అధ్యక్షులు మాజీ స్టేట్ మినరల్ డైరెక్టర్ ముడమాల బాలముని రెడ్డి అట్లూరు మండల పార్టీ మండల అధ్యక్షులు ముడమాల ప్రభాకర్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు పొన్నవోలు బ్రహ్మానంద రెడ్డి వంకెల పోల్ రెడ్డి వైయస్సార్ జిల్లా మాజీ డిఎల్డిఏ చైర్మన్ రొండ మాధవ రెడ్డి బద్వేల్ మండలం తిప్పనపల్లి మాజీ ఎంపీటీసీ మన్యం వెంకట సుబ్బారెడ్డి అట్లూరు మండల వైయస్సార్సీపీ నాయకులు ఇరగం రెడ్డి భాస్కర్ రెడ్డి ఓబుల్ రెడ్డి గారు గజ్జల నర్సారెడ్డి కంభం శివారెడ్డి మన్యం వారి పల్లి వైఎస్ఆర్సిపి నాయకులు మన్యం గంగిరెడ్డి మన్యం శివారెడ్డి మన్యం తిరుపతి రెడ్డి మన్యం ఈశ్వర్ రెడ్డి పోకల నరసారెడ్డి గ్రామ ప్రజలు సందర్శించడం జరిగినది ఈ కార్యక్రమంలో మన్యం వారి పల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సుధా మేడం గారిని మరియు బద్వేల్ మార్కెట్ యార్డ్ మాజీ వైఎస్ ప్రెసిడెంట్ రమణారెడ్డి గారిని గుడి అభివృద్ధి కోసం మీ సహకారము అందించవలసినదిగా కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో వారు గుడి గురించి వివరాలు అడిగి తెలుసుకుని నీటి సమస్య కొరకు ఎంపీ నిధుల నుండి బోరు మోటరు మంజూరు చేస్తామని చెప్పడం జరిగినది

## బండ లాగుడు పోటీలు

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం అట్లూరు క్రాస్ రోడ్ లోని శ్రీ అవధూత అబ్బిరెడ్డి స్వామి దసరా శరన్నవరాత్రుల సందర్భంగా బండలాగు పోటీలను ప్రారంభించిన కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి , బద్వేల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఈ కార్యక్రమంలో బద్వేల్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భువనవాసి వాగుపై వంతెన నిర్మించాలి: ఎమ్మార్పీఎస్ నాయకుల డిమాండ్

ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి



నంద్యాల జిల్లా ఆత్మకూరు సమీపంలో ఉన్న భువనవాసి వాగుపై వంతెన నిర్మించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లా అధికార ప్రతినిధి భాషపోగుల దరగయ్య, జిల్లా నాయకులు కాటేపోగు నాగయ్య, ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య లు డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు ఇన్చార్జి ఎమ్మార్వో ఆంజనేయులు కు మెమొరండం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఆత్మకూరు సమీపంలో ఉన్న భువనవాసి వాగు వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహించడంతో కురుకుంద, వడ్ల రామాపురం, కొట్టాల చెరువు, కొత్తపల్లి మండల పరిధిలోని గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. వాగు ప్రవహించడంతో రోగులు గర్భిణీ స్త్రీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు అని పేర్కొన్నారు. భువన వాసి వాగు పొంగిపొర్లాటంతో గత కొన్ని సంవత్సరాల్లో ముగ్గురు నలుగురు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.కొత్తపల్లి మండల పరిధిలోని కొలను భారతి సంగమేశ్వరం ఆలయాలను సందర్శించడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని భువన వాసి వాగుపై వంతెన నిర్మించాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు ఇంచార్జ్ ఎమ్మార్వో ఆంజనేయులకు మెమొరండం అందజేస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వం ద్వారా సమస్యల పరిష్కరించాలని కోరారు.

## ఆటో సేవ కార్యక్రమంలో పాల్గొన్న హరి ప్రసాద్



బేతంచర్ల, ఉదయం న్యూస్:

బేతంచర్ల నగర పంచాయతీ కమిషనర్ హరిప్రసాద్ నేడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆటో సేవ కార్యక్రమంలో బేతంచర్ల మండలంలోని ఎవరైతే ఆటో డ్రైవర్లు అర్హత కలిగి ఉన్నారో వారితోపాటు డోన్ నియోజవర్గ ఎమ్మెల్యే కోట్ల జయసుర ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో డోన్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నగర పంచాయతీ కమిషనర్ హాజరై ఈ కార్యక్రమము ఆటో డ్రైవర్ల కుటుంబానికి ఆసరాగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈయనతోపాటు ఆటో డ్రైవర్లు ఉన్నారు.

# మనమందరం కలిసి గ్రామ అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కృషి చేద్దాం

## ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సింగపూర్ డాక్టర్ టేకూరి నాగేశ్వరరావు

### శ్రీ కేశవ రామచంద్ర ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ గా టేకూరి.రామసుబ్బమ్మ, పాలక సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త.జయసూర్య






**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామంలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కేశవ రామచంద్ర ఆంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ గా మాజీ గ్రామ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ, పాలక సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవములో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొనడం జరిగింది. మొదట ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కు, టిడిపి సీనియర్ నాయకులు %ఎ% నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి లకు అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఎ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు శాలువాలు కప్పి, పూల బొకేలు చేతికి అందించి మేళ తాళాలతో, భారీ జన సందోహంతో ఘన స్వాగతం పలకడం జరిగింది.

తర్వాత ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, ఎండోమెంట్ అధికారులు, మండల అధికారుల సమక్షంలో శ్రీ కేశవ రామచంద్ర ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ గా టేకూరి.రామసుబ్బమ్మ తో, పాలక సభ్యులుగా బి.లక్ష్మీదేవి, ఎం.రాములమ్మ, ఎం.నాగమణి, వై.కిరణ్ కుమార్, ఎన్.చిన్నస్వామి ఆచారి, బి.శివకుమార్, డి.లక్ష్మణ్ నాయక్, బి.రాఘవ శర్మ లతో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. అనంతరం జరిగిన గ్రామసభలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి, తదితర నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధికి, ప్రజల శ్రేయస్సు కోసం ఎవరు కృషి చేసిన కూడా మా సహకారం తప్పక అందిస్తామన్నారు. దివంగత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గాండ్ల.కృష్ణుడు గ్రామానికి ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ కొరకు నెరలేని కృషి చేయడం జరిగిందన్నారు. గత 21 సంవత్సరాలుగా అతని కుమారుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు వేంపెంట గ్రామం నుండి మొదలుకొని నందికొట్కూరు,శ్రీశైలం నియోజవర్గాల్లో మరియు సింగపూర్ దేశంలో ఉన్న మన రెండు రాష్ట్రాల తెలుగు పేదల కొరకు అనేక సమాజ సేవా కార్యక్రమాలు చాలా చేసి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అనేక అవార్డులు తీసుకోవడం జరిగిందని అన్నారు. మన దేశం నుండి సింగపూర్ కు ముఖ్యమంత్రిలు, కేంద్ర,రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు ఎవరు వెళ్లినా కూడా రాజకీయాలకతీతంగా, కుల మతాలకతీతంగా ఘన స్వాగతం పలికి, వారికి ఆతిథ్యం ఇస్తున్న గొప్ప సమాజ సేవకుడని అన్నారు. తెలుగుదేశం పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రేపు వాహన మిత్ర పథకం ద్వారా ఆటో డ్రైవర్లకు ఆసరాగా 15 వేల రూపాయలు అకౌంట్లలో వేయడం జరుగుతుందన్నారు. ఏ నాయకుడు మంచి పని చేసిన దానికి ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలక్షన్లో ముందర ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను ప్రతి ఒక్కటి తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య కొనియాడారు.

ప్రమాణ స్వీకార కార్యక్రమానికి వచ్చిన వారందరికీ సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున స్వీట్లు, సమోసాలు, వాటర్ బాటిల్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల కన్వీనర్- మాండ్ర. సురేంద్రనాథ్ రెడ్డి, తహసిల్దార్- జి.సుభద్రమ్మ, ఎంపీడీవో- ఎన్.చంద్రశేఖర్, ఎస్సై- కే.సురేష్ బాబు, పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, పాములపాడు మండల ఎలక్షన్ అబ్జర్వర్ షహబుద్దీన్, గ్రామ సర్పంచ్ వై.మాణిక్యమ్మ, వేంపెంట సింగిల్విండో చైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి, పాములపాడు ఆంధ్ర ప్రగతి రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సి.గోవిందు, మండల నాయకులు హరినాథ్ రెడ్డి, శివ శంకర్ స్వామి, నాగార్జున రెడ్డి, బండ్లమూరి.చంద్రశేఖర్,

వేంపెంట గ్రామ నాయకులు మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె.సత్యరాజ్, మాజీ ఎంపీటీసీ- శివకుమార్, జీ.సుబ్బరావు, బొమ్మ.రాజేష్, బోనపల్లె.వినయ్, డీలర్- మధు గౌడ్, దారా.జీవన్న, దారా.ప్రసన్న, వేమారెడ్డి, బోనపల్లె.సురేష్, చిన్నస్వామి ఆచారి, ముద్దపాటి.ప్రసాద్, బోనాల.భాస్కర్, మొగిలి శ్రీను, దారా.కిరణ్, చంద్ర, రామచంద్రుడు, పెద్ద రాజయ్య, స్వాములు, నెత్తికొప్పుల. జయన్న, జంబి.శ్రీను, సుంకేసుల.వెంకటరమణ, ఏడిండ్ల.ప్రవీణ్, నాగేశ్వర్ నాయక్, ఎన్.స్వాములు, తదితర నాయకులు, కార్యకర్తలు, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అన్నం ఎక్కువ.. తాకత్ తక్కువ

## తెలంగాణలో బ్యాలెన్స్‌డ్ ఫుడ్ తీసుకుంటలేరు:

## చైతన్య హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ డిసి. తిరుపతిరావు ఎండి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తినే తిండిలో 67% అన్నమే మొత్తం ఆహారంలో 70% కార్బోహైడ్రేట్లే కూరలు, పండ్లు తక్కువగా తింటున్నరు. ప్రోటీన్లు, మినరల్స్, విటమిన్లు అందక రోగాలు కార్బోహైడ్రేట్స్, కొవ్వు పదార్థాలతో ప్రాణాలకు ముప్పు. ఐసీఎంఆర్ స్టడీలో వెల్లడి: ఆరోగ్యం బాగుండాలంటే మనం తినే తిండి బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలని డాక్టర్లు చెప్తుంటారు. అన్నంతో పాటు ప్రోటీన్లు, విటమిన్లు, మినరల్స్ ని తగిన మోతాదులో తీసుకోవాలని సూచిస్తుంటారు. కానీ, మన తెలంగాణలో మాత్రం బ్యాలెన్స్‌డ్ డైట్‌ను నిర్లక్ష్యం చేస్తున్నట్లు ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ ఐసీఎంఆర్, స్టడీలో తేలింది. తాకత్ ఇచ్చే తిండిని వదిలిపెట్టి, పిండి పదార్థాలు తప్ప మరేమీ లేని ఉత్త అన్నాన్ని తెలంగాణ వాళ్లు ఎక్కువ తినేస్తున్నారని వెల్లడైంది. తెలంగాణ ప్రజలు తినే తిండిలో 67 శాతం అన్నమే ఉంటున్నదని ఈ అధ్యయనం తేల్చింది. ఈ స్టడీ కోసం ఐసీఎంఆర్ దేశవ్యాప్తంగా 1.24 లక్షల మంది నుంచి వివరాలను సేకరించింది. నేషనల్ గైడ్‌లైన్స్ ప్రకారం రోజూ 2వేల క్యాలరీల ఫుడ్ తీసుకోవాల్సి ఉంటుంది. అందులో కేవలం 50 శాతం లోపు మాత్రమే కార్బోహైడ్రేట్స్ ఉండాలి. కానీ, మన రాష్ట్రంలో మాత్రం మొత్తం ఫుడ్‌లో 70 శాతం మేర కార్బోహైడ్రేట్స్ ఉంటున్నాయని తమ స్టడీలో తేలినట్టు ఐసీఎంఆర్ వెల్లడించింది.

**ప్రోటీన్లు, విటమిన్లు తక్కువే:**

రాష్ట్రంలో కొవ్వు కూడా ఎక్కువే తింటున్నట్టు స్టడీలో తేలింది. నేషనల్ గైడ్‌లైన్స్ ప్రకారం 10 శాతం కన్నా తక్కువగా కొవ్వు పదార్థాలు తీసుకోవాల్సి ఉన్నా, అంతకుమించి 25 శాతం కొవ్వు పదార్థాలు తింటున్నారని అధ్యయనం స్పష్టం చేసింది. అదే సమయంలో ప్రొటీన్లు, విటమిన్లు మాత్రం చాలా తక్కువగా తీసుకుంటున్నారని ఐసీఎంఆర్ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రొటీన్, విటమిన్ల ఫుడ్ కేవలం 10 శాతం వరకే ఉంటున్నదని తేల్చి చెప్పింది. పండ్లు చాలా తక్కువగా తింటున్నారని పేర్కొంది. జొన్న రొట్టె, గోధుమ రొట్టె వంటివి తింటున్నా, ఆశించిన స్థాయిలో లేదని వెల్లడించింది. ప్రోటీన్ కోసం ఎక్కువగా చికెన్ పైనే, ఆధారపడుతున్నారని, పప్పు తక్కువగా తింటున్నారని పేర్కొంది. ఇటీవల పాలు, పెరుగు వాడకం మాత్రం పెరిగిందని వెల్లడించింది.

**ఈశాన్య రాష్ట్రాల్లోనే అన్నం ఎక్కువ.**

దేశంలో అన్నం ఎక్కువ తింటున్న రాష్ట్రాల జాబితాలో ఈశాన్య రాష్ట్రాలే టాప్‌లో ఉన్నాయని స్టడీ తేల్చింది. ఆయా రాష్ట్రాల్లో 99 శాతం అన్నమే తింటున్నారని, ఈ డైట్ బ్యాలెన్స్ మరీ దారుణంగా ఉందని పేర్కొంది. అదే సమయంలో మహారాష్ట్ర, బిహార్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో గోధుమలు, సజ్జలు, జొన్న పిండితో చేసిన రొట్టెలను ఎక్కువగా తింటున్నారని, వాళ్ల డైట్‌లో అదే 80 శాతం వరకు ఉంటున్నదని స్టడీ తేల్చింది.

**చర్యలు తీసుకోవాల్సిందే.**

కేంద్రం సహా రాష్ట్రాల ప్రభుత్వాలుఈ విషయంలో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఐసీఎంఆర్ సూచిం చింది. బ్యాలెన్స్‌డ్ డైట్ ఉండేలా ప్రణాళి కలను ప్రభుత్వాలు రచించాల్సిన అవస రం ఉందని స్పష్టం చేసింది. న్యూట్రిషన్ ప్లాన్‌పై ప్రజలకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందని తేల్చి చెప్పింది.

**షుగర్, గుండె జబ్బులు పెరుగుతున్నయ్:**

ఫుడ్‌లో బ్యాలెన్స్ లేకపోవడం వల్ల దేశంలో షుగర్, గుండె జబ్బులు పెరుగుతున్నాయని ఐసీఎంఆర్ ఆందోళన వ్యక్తం చేసింది. దేశ జనాభాలో ఇప్పటికే 12 శాతం మంది షుగర్ బారిన పడ్డారని, మరో 15.4 శాతం మంది ప్రీ డయాబెటిస్ స్టేజ్‌లో ఉన్నారని పేర్కొంది. 28.6 శాతం మంది ఊబకాయంతో ఉన్నారని, 40 శాతం మంది కుండ పొట్టతో లావెక్కారని ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో సంభవిస్తున్న మరణాల్లో 68 శాతం 63 లక్షలు,గుండె, షుగర్ సంబంధిత జబ్బుల వల్లేనని పేర్కొంది. ఈ జబ్బుల భారం దేశ

**జీడీపీలో 2.5 శాతం అని పేర్కొంది.**

2060 నాటికి దాదాపు వీటి మీదే రూ.75 లక్షల కోట్లు ఖర్చు పెట్టాల్సి వస్తుందని అంచనా వేసింది. మరోవైపు దేశంలో 15 శాతం మంది సిగరెట్, బీడీ వంటివి తాగుతుంటే..ఇది ఊర్లలోనే ఎక్కువగా ఉందని ఐసీఎంఆర్ పేర్కొంది. ఊర్లలో 16 శాతం మంది ధూమపానం చేస్తుంటే, సిటీల్లో 14 శాతం మంది చేస్తున్నట్టు తెలిపింది. ఇక దేశంలో 15 శాతం మంది మందు తాగుతున్నట్టు తెలిపింది.. చైతన్య హాస్పిటల్ కరీంనగర్ డాక్టర్ డిసి. తిరుపతిరావు ఎండి అన్నారు.

# ఘనంగా దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమం



**బేతంచర్ల, ఉదయం న్యూస్:**

దసరా నవరాత్రులను పురస్కరించుకొని దుర్గాదేవి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తొమ్మిది రోజులపాటు విశిష్ట పూజలు నిర్వహించారు. శనివారం నాడు బేతంచెర్ల పట్టణంలో నెలకొల్పిన దుర్గాదేవి వినాయకుల నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వివిధ సాంస్కృతిక కార్యక్రమాల మధ్య, నృత్యాలు చేస్తూ పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా నిర్వహించి నిమజ్జనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ వారు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు నిర్వహించారు.

# శ్రమజీవులకు ఎన్డీయే ప్రభుత్వం చేయూత

## శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి గారు

### ఆటో డ్రైవర్లకు అండగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం, ఏడాదికి రూ.15వేల ఆర్థిక సహాయం నెరవేరిన మరో హామీ.. ఆటో డ్రైవర్ల సేవలో

**ఆత్మకూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**




ఆత్మకూరు పట్టంలోని నంద్యాల టర్నింగ్ నుంచి స్వయంగా ఆటో నడిపి ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి గారు. అసంఘటిత రంగంలో ఉన్న ఆటో కార్మికుల కోసం కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వారి కుటుంబాల్లో ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుంది. వైసీపీ హయాంలో రూ 10వేలు ఇచ్చి.. ఫైన్ ల పేరుతో రూ.30వేలు నొక్కారు.. గుంతల రోడ్లు, పోలీసుల కేసులు, భారీగా డీజిల్ ధరలతో డైవర్లు అనేక ఇబ్బందులు పడ్డారు.. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రీన్ టాక్స్ లు, రోడ్డు టాక్స్ ల భయం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.1400 కోట్లతో రోడ్లను బాగుచేశాం.. నాడు జగన్ ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేల చొప్పున రూ.260 కోట్లు ఇస్తే.. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ.15 వేల చొప్పున రాష్ట్రంలోని 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు రూ.435 కోట్ల గౌరవ భృతిని అందజేస్తుంది. 15 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి సూపర్ హిట్ చేయడంతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇళ్ళు, ప్రతి కుటుంబం లబ్ధి పొందిండి. స్త్రీ శక్తి పథకంతో రెండు నెలల్లోనే 7 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాలు చేసి లబ్ధి పొందారు. రాబోయే రోజుల్లో మరింత సంక్షేమం, అభివృద్ధిని రాష్ట్ర ప్రజలకు అందేలా సీఎం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం పని చేస్తుంది.

# ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు

**ఉదయం న్యూస్**




గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, మానవ వనరుల అభివృద్ధి, సమాచార సాంకేతిక , ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ శాఖల మంత్రి శ్రీ నారా లోకేష్ గారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మాధవ్ గారితో కలిసి ఉండవల్లి లోటస్ పాయింట్ నుంచి విజయవాడలోని సింగ్ నగర్ వరకు ఆటోలో ప్రయాణించిన ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. శ్రీ జి.రాజేష్ అనే డ్రైవర్ కి చెందిన ఆటోలో అతని కుటుంబంతో కలసి ప్రయాణం. ప్రయాణంలో ఆటో డ్రైవర్ జీవనం గురించి, కుటుంబ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు. ప్రయాణికుల్లో ఎక్కువ శాతం ఎవరు ఉంటారని ఆరా తీసిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు. సి.ఎన్.జి. ఇంధనం సాయంతో నడిచే తన ఆటోలో ఉదయం, సాయంత్రం స్కూలు పిల్లలను తీసుకువెళతాను అని, మిగిలిన సమయంలో సాధారణ ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతున్నట్టు శ్రీ రాజేష్ తెలిపారు.

# అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్ కి 15వేల రూపాయల



**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

సీఎం చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఆటో డ్రైవర్ కి 15వేల రూపాయలు వారి అకౌంట్లో వేయడం చాలా సంతోషమని తెలియజేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు...నాలుగు రోడ్ల కూడలి నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ఆటో డ్రైవర్లతో, ఆటో నడుపుతూ ర్యాలీగా వెళ్లిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు. ఆళ్లగడ్డ వ్యాప్తంగా 1244 మంది డ్రైవర్లకు 1.96 లక్షల రూపాయలు, ఇవ్వడం జరిగిందని, అలాగే ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం 3 ఆటో స్టాండ్లు త్వరలోనే పూర్తి చేస్తామని, ఆటో డ్రైవర్లకు ఎప్పటికీ చంద్రబాబు నాయుడు గారు అండగా ఉంటారని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు. చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు అన్నీ అమలు చేయడం జరిగిందని, కూటమి ప్రభుత్వం తోనే ప్రతి పేదవాడి జీవితంలో వెలుగులు నిండాయని, ప్రతి వస్తువుపై జిఎస్టి రేట్లు తగ్గించి పేదవాడి కళ్ళల్లో ఆనందం చూసాం అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు. మన ఆళ్లగడ్డ లోని డీఎస్సీ కి 200 మంది ఎంపిక అవడం చాలా సంతోషమని, మా నుండి ఏం అవసరం వచ్చినా ఏ టైంలో అయినా మా వాట్సాప్ సేవలు మీకు అందుబాటులో ఉంటాయని ప్రతి ఒక సమస్య పరిష్కరిస్తామని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు. ఆళ్లగడ్డ అభివృద్ధికి మీరందరూ సహకరిస్తే మీరు ఊహించనంత రీతిలో ఆళ్లగడ్డ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు తెలిపారు....

# హుస్నాబాద్ మండలం జిల్లెళ్ళ గడ్డ గ్రామంవద్ద గల ఎస్ఎస్ టి శిబిరాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించారు

**హుస్నాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎస్ టి శిబిరంలో రిజిస్టర్ వెరిఫై చేశారు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు 24/7 ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి. వాహన పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చెయ్యాలని సిబ్బందిని ఆదేశించారు. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం అన్ని రిజిస్టర్ లు మెయింటైన్ చేస్తూ అత్యంత పారదర్శకంగా సక్రమంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. హుస్నాబాద్ మండలంలోని మీర్జాపుర్ గ్రామంలో నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై సైదా కాజా మహానుమా భాను మెడికల్ ఆఫీసర్ లీవ్ లో ఉన్నారని ఒక్క నర్సు తప్ప మిగతా సిబ్బంది స్రవంతి, మాధురీ, సరిత, శ్రీలత, పూలమ్మ, శ్రీకాంత్ ఎవ్వరు కూడా విధుల్లో లేరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోగులకు అత్యవసర వైద్య సేవలు అందివ్వడమే ప్రాథమిక వైద్యుల వీధి కానీ ఇలా గైర్హాజరు అయిన వారి పైన కటిన చర్యలు తీసుకోవాలని డి ఎం అండ్ ఎచ్ ఓ కీ ఫోన్ ద్వారా తెలిపారు. డిప్యూటిషన్, ఇతరత్ర ఫీల్డ్ విధుల్లో ఉంటే తప్పనిసరిగా ఆర్డర్ కాఫీ హాస్పటిల్ లో ఉండాలని ఆదేశించారు. అలాగే పై అధికారి సెలవు మంజూరు లేటర్ రూపంలో చేశాకే సిబ్బంది సెలవు తీసుకోవాలని అనుమతి లేనిదే గైర్హాజరు కావద్దని హెచ్చరించారు. తహసీల్దార్ తరచూ పి ఎచ్ సి నీ మానిటర్ చెయ్యాలని ఆదేశించారు. అక్కన్న పెట మండలం కుందన్ వాని పల్లి లో గల ప్రసిద్ధ రైతు ఉత్పత్తి దారుల సంస్థ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. సంస్థలో ఏర్పాటు వ్యవసాయ రంగం లో కొనుగోలు మరియు వ్యాపార లావాదేవీల గూర్చి డైరెక్టర్ కలెక్టర్ కి తెలిపారు. జనుము విత్తనాలు మరియు సీతాఫలాలు వారి నుండి కొనుగోలు చేసి వాటికి డబ్బులు అందజేశారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నందుకు సంస్థ డైరెక్టర్ స్వామి రెడ్డి తదితరులు అభినందించారు. అక్కన్న పెట మండలంలోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. డాక్టర్ మరియు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలి. సీజనల్ వ్యాధులకు సంబంధించి నిర్ధారణ పరీక్షలు, మరియు మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. పిఎచ్ సి లోపల మరియు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. తీవ్ర జ్వరం తో ఆసుపత్రికి వచ్చిన రోగితో మాట్లాడుతూ అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఇంటి చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని, కాచి చాలార్చిన నీటినే తాగాలని, ఆహారం వేడిగా ఉన్నపుడే తినాలని పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.



# సీతాఫలం తింటే గుండెకి మంచిదా..



శరీరంలో ఐరన్ లోపం ఉన్నవారికి మేలు చేసే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. ఈ పండులో ఐరన్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీంతో పాటు విటమిన్ సి, ఐరన్ పుష్కలంగా ఉంటుంది. అంతేకాకుండా ఈ పండు తింటే చాలా సమస్యలు దూరమవుతాయి.

సీతాఫలంలో పోషకాలు.. సీతాఫలంలో ఎన్నో విటమిన్స్, ఖనిజాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ ఎ, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ కె, కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, జింక్‌లు పుష్కలంగా ఉన్నాయి. విటమిన్ సి ఇమ్యూనిటీని బలంగా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. విటమిన్ ఎ కళ్ళు, ఎముకలు, ఇమ్యూనిటీకి మంచిది.

గుండెకి.. సీతాఫలంలో పీచు పదార్థం ఎక్కువగా ఉంటుంది. ఇందులో విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, మినరల్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె జబ్బులు రాకుండా కాపాడతాయి. రోజూ సీతాఫలం తింటే ధమనులు క్లీన్ అవుతాయి. గుండె జబ్బుల ప్రమాదం దూరమవుతుంది.

ఐరన్ కంటెంట్.. సీతాఫలంలో ఐరన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే ఎక్కువగా ఉంటుంది. 100 గ్రాముల సీతాఫలంలో 6.7 మిల్లీగ్రాములు ఉంటుంది. ఇది రోజువారీ అవసరమైన ఐరన్‌లో 36 శాతం ఉంటుంది. రోజూ సీతాఫలాన్ని తింటే శరీరంలో ఐరన్ లోపం తగ్గుతుంది. దీంతో రక్తహీనత వంటి సమస్యలు దూరమవుతాయి. అందుకే, ఐరన్ లోపంతో బాధపడేవారు ఈ పండు తినాలి.

క్యాన్సర్..క్యాన్సర్ సమస్యని దూరం చేసేందుకు హెల్దీ ఫుడ్స్ తీసుకోవాలి. అందులో భాగంగా యాంటీ ఆక్సిడెంట్స్, ఫైటో కెమికల్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల సెల్ డ్యామేజ్‌ని తగ్గిస్తాయి. ఇది క్యాన్సర్ అభివృద్ధిని నిరోధించడంలో సాయపడుతుంది. సీతాఫలం తింటే క్యాన్సర్ ఉన్నవారికి చాలా మంచిది. సీతాఫలంలో విటమిన్ ఎ, విటమిన్ బి6, విటమిన్ సి, జింక్, రాగి వంటి పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ సమస్యలు, మొటిమలు, అలర్జీలు, ఇతర చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

# జపనీస్ బనానా డైట్..




జపనీస్ బనానా డైట్.. ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గుతారట..

బరువు తగ్గడానికి చాలా మంది ట్రై చేస్తుంటారు. అందులో ఎన్నో డైట్స్ ఉన్నాయి. హెర్బల్ జ్యూస్‌లు, హెర్బల్ టీలు, సలాడ్స్ తినడం, ఫుడ్‌ని స్కిప్ చేయడం వంటివి చేస్తారు. వీటితో పాటు అరటిపండ్లు తింటే కూడా బరువు పెరుగుతారని అంటారు. కానీ, వీటిని ఎలా తింటే బరువు తగ్గుతారో ఇప్పుడు తెలుసుకుందాం.

ఉదయాన్నే అరటిపండ్లు.. జపాన్‌లో ఉదయాన్నే నీటిని తాగాలి. రూమ్ టెంపరేచర్‌లో ఉన్న నీరు. తర్వాత అరటిపండ్లతో అక్కడివారు వారి రోజుని ప్రారంభిస్తారు. ఉదయాన్నే వారి కడుపు నిండా ఈ పండుని తింటారు. 2, 3 అరటి పండ్లు తిన్నాక చాలా మందికి కడుపు నిండుగా ఉంటుంది. దీంతో రోజుకి సరిపడా పోషకాహారం అందినట్లుగా అవుతుంది. కడుపు నిండుగా ఉంటుంది. దీంతో ఎక్కువగా తినరు. కాబట్టి, బరువు తగ్గుతారు. వీటితో పాటు మరికొన్ని కూడా ఫాలో అవ్వాలి. 8 తర్వాత.. ఇక రాత్రి 8 తర్వాత ఎలాంటి ఫుడ్ తీసుకోవద్దు. ముఖ్యంగా స్వీట్స్ అస్సలు తినొద్దు. వీటితో పాటు పాలు, పాల ఉత్పత్తులు, ఆల్కహాల్, కెఫిన్‌కి దూరంగా ఉండాలి. రాత్రుళ్ళు తక్కువగా తింటే హాయిగా నిద్రపడుతుంది. దీంతో బాడీకి రెస్ట్ అందుతుంది. దీంతో పాటు నీరు కూడా ఎక్కువగా తీసుకోవాలి.

ఎలా పనిచేస్తుంది.. బరువు తగ్గడంలో ఉదయాన్నే అరటిపండు తిని, రాత్రుళ్ళు స్నాక్స్ తినకపోవడం అనేది మంచి ప్రభావాన్ని తీసుకొస్తుంది. అరటిపండులో ఫైబర్‌తో పాటు మంచి పోషకాలు ఉంటాయి. ఇవి హెల్దీగా ఉదయాన్నే బూస్ట్‌ని అందిస్తాయి. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉండేలా చేస్తాయి. బరువు తగ్గడానికి హెల్ప్ చేస్తుంది.









నిపుణుల ప్రకారం.. అయితే, ఉదయాన్నే అరటిపండు తినడం అందరికీ ఒకేలా ఉండదు. వ్యక్తి నుంచి వ్యక్తికి మారుతుంటాయి. అరటిపండ్లు పోషకాలతో నిండి ఉన్నప్పటికీ బ్రేక్‌ఫాస్ట్ బదులు తింటే పూర్తిగా పోషకాహారం అందినట్లు కాదు. ఇందుకోసం ఎక్కువ రకాల పండ్లు, కూరగాయలు, లీన్ ప్రోటీన్, హెూల్ గ్రెయిన్స్ తినాలి. దీని వల్ల బరువు తగ్గుతారు. ఈ డైట్‌లో వర్కౌట్ చేయకపోయినా పర్లేదు. లేదు మీరు వాకింగ్, జాగింగ్ చేసినా బానే ఉంటుంది. హ్యాపీగా ఈ డైట్‌లో తింటూనే బరువు తగ్గండి.

# అన్‌వాంటెడ్ హెయిర్ దూరమవుతుంది

చాలా మందికి ఫేస్‌పై అన్ వాంటెడ్ హెయిర్ ఉంటుంది. ఇది చూడ్డానికి ఇబ్బందిగా ఉంటుంది. ఈ సమస్యని దూరం చేయాలంటే కొన్ని ఇంటి చిట్కాలు హెల్ప్ చేస్తాయి. అవేంటో చూద్దాం. మగవారికి గడ్డం పెరగడం కామన్. అది వారికి అందంగా ఉంటుంది. కానీ, కొంతమంది ఆడవారికి హార్మోన్స్ ప్రాబ్లమ్ వల్ల చాలా మందికి అవాంఛిత





రోమాలు వస్తాయి. గడ్డం దగ్గర పెదవుల పైన ఇలా వస్తుంటుంది. దీని వల్ల వారికి ఇబ్బందిగా ఉంటుంది. ఆ సమస్యని దూరం చేసేందుకు ప్రతిసారి పార్లర్స్ వెళ్తుంటారు. కానీ, కొన్ని టిప్స్ ఫాలో అవ్వొచ్చు. అవేంటో తెలుసుకోండి.

చిన్నారులలో నమ్మకం మరియు భద్రతా భావం కలిగించడం ఎలా..!

కారణాలు.. చాలా మందికి హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్, జన్యుశాస్త్రం కారణంగా అవాంఛిత రోమాలు వస్తుంటాయి. వీటిని దూరం చేసేందుకు ఇంటి చిట్కాలు కూడా ఉన్నాయి.

బొప్పాయి మాస్క్.. బొప్పాయి, పసుపు మాస్క్ కూడా జుట్టు కుదుళ్ళని బలహీనపరుస్తుంది. కాబట్టి, దీనిని కూడా వాడొచ్చు. పండిన బొప్పాయి పండుని పేస్టులా చేయండి. ఇందులో పసుపుతో కలపి మాస్క్‌లా చేయండి. దీనిని ఫేస్‌పై అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి క్లీన్ చేయండి. షుగర్, లెమన్ స్క్రబ్.. చక్కెర, నిమ్మరసంతో తయారు చేసిన స్క్రబ్ కూడా చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. ముఖంపై వెంట్రు కల్ని దూరం చేస్తుంది. ఈ ప్యాక్ కోసం చక్కెర, నిమ్మరసాన్ని బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖంపై స్క్రబ్ చేయండి. కాసేపటి తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి.


ఎగ్ మాస్క్.. చర్మాన్ని బిగుతుగా మార్చే గుణాలు గుడ్డులో ఉన్నాయి. గుడ్డులోని తెల్లసొనలో కొద్దిగా చక్కెర పిండి, మొక్కజొన్న పిండి వేసి మాస్క్‌లా వేయండి. ముఖానికి అప్లై చేసి ఆరిన తర్వాత పీల్ మాస్క్‌లా తీసేయండి. దీని వల్ల ఫేషియల్ హెయిర్ దూరమై చర్మం ఎక్స్‌ఫోలియేట్ అవుతుంది. అన్ వాంటెడ్ హెయిర్‌ని రిమూవ్ చేయడంలో ఈ రెండు కూడా చాలా బాగా పనిచేస్తాయి. పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. పాలు ఎక్స్‌ఫోలియేట్‌గా పనిచేస్తాయి. ఈ రెండింటిని కలిపి సమస్య ఉన్న దగ్గర అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచి గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి. ఓట్స్, అరటిపండు.. ఓట్స్‌లో అరటిపండు కలపాలి. దీనిని స్క్రబ్‌లా చేయొచ్చు. ముందుగా ఈ రెండింటిని బాగా కలపి ముకానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయండి. నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఈ ప్యాక్, ఆయిల్ అప్లై చేస్తే జుట్టు రాలడం తగ్గుతుంది..





పొడవైన, నల్లని వెంట్రుకలు అంటే అందరికీ ఇష్టమే. కానీ, నేటి కాలంలో చాలా కారణాల వల్ల జుట్టు రాలుతుంది. చిన్న వయసులోనే జుట్టు తెల్లబడడం, రాలిపోవడం వంటి సమస్యలు వస్తున్నాయి. మగవారిలో, ఆడవారిలోనూ ఈ సమస్య కామన్‌గా మారింది. ఈ సమస్యని తగ్గించేందుకు నూనెలు, షాంపూలు మారుస్తుంటారు. అలా కాకుండా కొన్ని ఇంటి చిట్కాలు వాడొచ్చు. అవేంటో తెలుసుకోండి. ఉల్లిపాయ.. ఉల్లిపాయలో ఎన్నో గొప్ప గుణాలు ఉన్నాయి. అవన్నీ కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. కేవలం ఆరోగ్యానికే కాదు.. అందానికి కూడా ఉల్లిపాయ హెల్ప్ చేస్తుంది. జుట్టు రాలే సమస్యకి ఉల్లి చెక్ పెడుతుంది. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి. తయారీ విధానం.. ముందుగా మీడియం సైజ్‌లో ఉన్న రెండు ఉల్లిపాయ తొక్క తీసి నాలుగు



ముక్కలుగా చేయాలి. వీటిని మిక్సీజార్‌లో వేయాలి. అరగ్లాసు నీరు పోసి పేస్టులా చేయాలి.దీనిని తలకి, స్కాల్ప్, జుట్టు కుదుళ్ళకి అప్లై చేయాలి. వేళ్ళతో బాగా మసాజ్ చేయాలి. అరగంట పాటు ఆరనివ్వాలి. తర్వాత కెమికల్స్ లేని సాంపూతో జుట్టుని క్లీన్ చేయండి.



కరివేపాకు.. కరివేపాకులో ఎక్కువగా ప్రోటీన్, బీటా కెరోటిన్స్ ఉంటాయి. ఇవి జుట్టు రాలడాన్ని తగ్గించడంలో కీ రోల్ పోషిస్తాయి. కాబట్టి, వీటిని హెయిర్ ప్యాక్స్, ఆయిల్‌లా ప్రిపేర్ చేసి వాడితే జుట్టు రాలడం తగ్గుతుంది.

ఏం చేయాలంటే.. ముందుగా చిన్న పాన్ తీసుకుని మూడు, నాలుగు టేబుల్ స్పూన్ల కొబ్బరినూనెని వేడి చేయండి. ఆ తర్వాత నూనెలో కరివేపాకు వేసి మరిగించండి. తర్వాత గ్యాస్ స్టౌ ఆఫ్ చేయాలి. తర్వాత



నూనెని చల్లారనివ్వండి. ఈ నూనెని వడకట్టి తర్వాత జుట్టుకి అప్లై చేయాలి. రెండు చేతులతో మసాజ్ చేయాలి. తర్వాత గంట పాటు అలానే ఉండి మైల్డ్ షాంపూతో తలస్నానం చేయండి.

ఉసిరి.. మనందరికీ తెలిసినట్లుగా ఉసిరిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది స్కాల్ప్ రక్త ప్రసరణ పెంచుతుంది. జుట్టు సమస్యల్ని దూరం చేస్తుంది.

ఆయిల్ మసాజ్.. తలస్నానాకి ముందు తలకి కొబ్బరినూనె రాయండి. బాగా జుట్టుని మసాజ్ చేయండి. దీని వల్ల రక్త ప్రసరణ అందుతుంది. దీని కారణంగా వెంట్రుకలకి పోషణ అందుతుంది. దీంతో జుట్టు పెరుగుతుంది. రాలడం తగ్గుతుంది.

# అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!



ఈ టిప్స్ ఫాలో అయితే.. మీ కూరల్లో గ్రేవీ చిక్కగా వస్తుంది, అచ్చు రెస్టారెంట్ దానిలా ఉంటుంది..!

రెస్టారెంట్ కర్రీస్.. థిక్ గ్రేవీతో, మంచి కలర్‌తో చూడగానే తినేయాలని అనిపిస్తాయి. ఇంట్లో వండినప్పుడు ఎంత ట్రై చేసినా అలారావు. కొన్నిసార్లైతే.. చిక్కటి గ్రేవీ కోసం ట్రై చేస్తే.. పలుచగా, జారుడుగా వస్తుంటుంది. మన కష్టం అంతా వృథా అయిపోతుంది. కూర వండేప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే.. గ్రేవీ చిక్కగా, టేస్టీగా వస్తుంది.

జీడి పప్పుతో.. పనీర్ గ్రేవీ, కాజూ మసాలా, ఆలూ మసాలా, చికెన్ మసాలా, పన్నీర్ మటర్ మసాల వంటి రిచ్ గ్రేవీ కూరలు వేండేప్పుడు జీడిపప్పు పేస్ట్‌ని ఉపయోగించండి. దీనిలో కొన్ని జీడిపప్పుల్ని వేయించుకొని మెత్తటి పేస్ట్‌లా చేసుకొని కూర ఉడికేప్పుడు తిప్పుతూ మిక్స్ చేసేయండి. ఇది కర్రీ టేస్ట్ కూడా పెంచుతుంది, ఆరోగ్యానికి కూడా మంచిది. జీడిపప్పుకు బదులుగా.. బాదం, గుమ్మడి, నువ్వులు, పల్లీలు కూడా వాడుకోవచ్చు.

పెరుగుతో.. కొన్ని రకాల మసాల కూరల్లో.. పెరుగు, ఫ్రెష్ క్రీమ్‌లను వాడి చిక్కటి గ్రేవీ తీసుకురా వచ్చు. ఒక బౌల్‌లో చిక్కటి పెరుగు తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కూరలో వేసి కలపాలి. కలిపే ముందు గ్యాస్ సిమ్‌లో పెట్టుకుంటే.. పెరుగు తరకలుగా రాకుండా ఉంటుంది. దీనిలో కొద్దిగా మసాలా, కారం వేస్తే గ్రేవి చిక్కగా రుచికరంగా వస్తుంది. పెరుగు కర్రీకి మంచి మైల్డ్ టేస్ట్ తీసుకొస్తుంది.

శనగపిండి కలపొచ్చు.. కూర గ్రేవి చిక్కగా మారడానికి.. రెండు టేబుల్‌స్పూన్ల వేయించిన శెనగపిండిని ఒక గిన్నెలో తీసుకొని నీళ్లు పోస్తూ, ఉండలు కట్టకుండా మరీ చిక్కగా కాకుండా, మరీ జారుడుగా కాకుండా కలుపుకోవాలి. ఆపై దీన్ని ఉడుకుతున్న కూరలో వేసి బాగా కలపాలి. శనగపిండి కూర టేస్ట్‌ను కూడా పెంచు తుంది. శనగ పిండి ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తుంది. టమాటాతో.. ఒక ప్యాన్‌లో కొద్దిగా నూనె వేసి కొన్ని ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బల్ని దోరగా వేయించాలి. ఆపై ఒక బౌల్ టొమాటో ముక్కల్ని వేసి.. ఓసారి కలిపి మూత పెట్టి మగ్గనివ్వాలి. బాగా మగ్గిన తర్వాత వీటిని పూర్తిగా చల్లారనిచ్చి మిక్సీ పట్టుకుంటే.. రుచికరమైన టొమాటో ప్యూరీ సిద్ధం. ఇలా తయారుచేసిన ప్యూరీని ఏ కర్రీలోనైనా నేరుగా వాడేయచ్చు. ఇది కూరకు రిచ్ లుక్, గ్రేవీని కూడా తీసుకొస్తుంది.

# పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు..





పిల్లలకి రాత్రిపూట జ్వరం రాకుండా ఉండేందుకు ఏం చేయాలంటే.. వాతావరణంలో మార్పులు రావడం వల్ల చాలా ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఈ టైమ్‌లో పెద్దలకే కాదు పిల్లలకి కూడా సమస్యలు వస్తాయి. అందులో భాగంగా పిల్లలు జలుబు, జ్వరం వస్తుంటుంది. ముఖ్యంగా రాత్రుళ్ళు జ్వరం ఎక్కువగా వస్తుంది. దీనికి గల కారణాలు ఏంటో తెలుసుకుందాం.

కారణాలు.. సాధారణంగా పిల్లలకి రాత్రి పూట జ్వరం రావడానికి ఇన్ఫెక్షన్ కారణమవ్వొచ్చు. న్యుమోనియా, యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా పిల్లలకి రాత్రి జ్వరం వస్తుంది. అదనంగా శ్వాసకోశ ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. నిపుణుల ప్రకారం, కొంతమంది పిల్లలకి రాత్రి జ్వరం వస్తే మరికొంతమందికి మధ్యాహ్నం రాత్రి కూడా ఫీవర్ ఉంటుంది. పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.

జీర్ణ సమస్యలు.. జీర్ణ కోశ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా జ్వరమొస్తుంది. అతిసారం వంటి సమస్యలు ఉంటే రాత్రి పూట జ్వరం వస్తుంది.

చెవి ఇన్ఫెక్షన్స్.. చెవి ఇన్ఫెక్షన్ కారణంగా పిల్లలకి జ్వరం వస్తుంది. ఇన్ఫెక్షన్స్ పెరిగేకొద్దీ ఇమ్యూనిటీ తగ్గిపోతుంది. ఇది పిల్లల్లో జ్వరానికి కారణమవుతుంది. అందుకే రాత్రిపూట జ్వరం వస్తుంది.

దంతాలు.. పిల్లలకి పళ్ళు వచ్చేటప్పుడు కూడా జ్వరమొస్తుంది. ఈ కాలంలో పిల్లల నిద్ర సమయం మారుతుంది.









దీని కారణంగా రాత్రిపూట జ్వరం ఎక్కువగా నిద్ర వస్తుంది. ఇబ్బందిగా కూడా ఉంటుంది.పిల్లలకి 2 నుండి 3 రోజుల పాటు ఎక్కువ జ్వరం ఉంటుంది. కొంతమంది పిల్లలకి రాత్రి, మధ్యాహ్నం జ్వరం వస్తుంది. ఈ సమయంలో ముక్కు కారటం, గొంతు నొప్పి, ఎరుపు, అసౌకర్యం, చిరాకు ఉంటుంది.

ఎలా తగ్గించాలి.. పిల్లలని శుభ్రంగా ఉంచండి. వారికి కూడా క్లీన్‌గా ఉండడం నేర్పించండి. బయటి నుండి వచ్చాక చేతులు, కాళ్ళు కడగడం, భోజనం చేసే ముందు సబ్బుతో చేతుల కడుక్కోవడం ముఖ్యం. పిల్లల వయసు ప్రకారం క్రమం తప్పకుండా టీకాలు వేయండి. దీనికోసం డాక్టర్‌ని కనుక్కోవచ్చు. దగ్గు, జలుబు, జ్వరం, మరేదైనా ఇన్ఫెక్షన్ ఉన్న పిల్లల దగ్గర్నుంచి దూరంగా ఉంచండి. పిల్లల గదిని ప్రశాంతంగా ఉంచండి. హ్యాపీగా నిద్రపోనివ్వండి. పిల్లల ఆహారంలో అవసరమైన మార్పులు చేయండి. పౌష్టికాహారాన్ని ఇవ్వండి. దీని వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. జ్వరం ఎక్కువ రోజులు వస్తే రెగ్యులర్‌గా చెక్ చేయండి.

# ఒకేసారి 4 స్పెషల్ స్కీమ్స్ ప్రకటించిన బ్యాంక్..

చాలా బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో పలు బ్యాంకులు కొత్త స్కీమ్స్ కూడా తీసుకొస్తున్నాయి. వీటి కింద ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కిందటి రోజు ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఒక స్పెషల్ డిపాజిట్ స్కీమ్ తీసుకురాగా.. ఇప్పుడు మరో బ్యాంకు కూడా అదే బాటలో పయనించింది. ఏకంగా 4 స్పెషల్ బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై చాలా మంది ఆసక్తి చూపిస్తుంటారు. గత కొంత కాలంగా చాలా బ్యాంకులు వడ్డీ రేట్లను ఎక్కువగా ఆఫర్ చేస్తుండటం ఒక కారణం కావొచ్చు. బ్యాంకుల్లో డిపాజిట్లపై వడ్డీ రేట్లను బట్టి గ్యారెంటీ రిటర్న్స్ ఆశించవచ్చు. ప్రభుత్వ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు వడ్డీ కాస్త ఎక్కువ ఇస్తాయి. అయితే ఇంకా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల్లో ఎక్కువగానే ఉంటుందని చెప్పొచ్చు. పలు బ్యాంకులు కొంతకాలంగా డిపాజిట్లకు సంబంధించి కొత్త స్కీమ్స్ ఆఫర్ చేస్తున్నాయి. అంటే నిర్దిష్ట కాల పరిమితితో ఎక్కువ వడ్డీ రేట్లు అందిస్తూ ప్రత్యేక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాల్ని తీసుకొస్తున్నాయి. ఇప్పుడు నార్త్ ఈస్ట్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు ఒకేసారి 4 స్పెషల్ ఎఫ్‌డీ పథకాల్ని ప్రకటించింది. దీంతో ఇప్పుడు రెగ్యులర్ సిటిజెన్లకు అత్యధికంగా 8.50 శాతం



వడ్డీ అందుతుండగా.. సీనియర్ సిటిజెన్లకు మాత్రం 9.25 శాతం వరకు వడ్డీ అందుతోంది. ఈ మేరకు ఈ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2024, మార్చి 18 నుంచే కొత్త వడ్డీ రేట్లు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. గరిష్టంగా రూ. 5 కోట్ల వరకు డిపాజిట్ చేయొచ్చని వెల్లడించింది. కొత్త స్పెషల్ స్కీమ్స్ వివరాలు ఇప్పుడు చూద్దాం. 366 రోజుల నుంచి 1095 రోజుల స్పెషల్ డిపాజిట్లపై జనరల్ సిటిజెన్లకు 7.75 శాతం వడ్డీ అందిస్తుండగా.. సీనియర్ సిటిజెన్లకు ఇక్కడ 8.50 శాతం వడ్డీ వస్తోంది.
400 రోజుల టెన్యూర్‌తో స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం తీసుకురాగా.. ఇక్కడ రెగ్యులర్ సిటిజెన్లకు 8.4 శాతం, సీనియర్ సిటిజెన్లకు 9.15 శాతం వడ్డీ అందుతోంది. 555 రోజుల స్పెషల్ డిపాజిట్‌పై వరుసగా వీరికి 8.50 శాతం, 9.25 శాతం చొప్పున వడ్డీ ఇస్తోంది బ్యాంకు. 1111 రోజుల స్పెషల్ టెన్యూర్ డిపాజిట్‌పైనా ఇంతే మొత్తం వడ్డీ అందిస్తుండటం గమనార్హం.
ఈ బ్యాంకులో సాధారణంగా 7 రోజుల నుంచి పదేళ్ల వ్యవధి ఫిక్స్‌డ్ డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 3.25 శాతం నుంచి గరిష్టంగా 850 శాతం వరకు వడ్డీ ఇస్తోంది. ఇదే సీనియర్ సిటిజెన్ల విషయానికి వస్తే 4 శాతం నుంచి గరిష్టంగా 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది.
ఇతర స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుల విషయానికి వస్తే శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్స్‌కు 3.75 శాతం నుంచి 8.50 శాతంగా ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు 4 నుంచి 9.20 శాతంగా ఉంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు పైమాదిరిగానే ఉండగా.. సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 9 శాతం వడ్డీ వస్తోంది. సూర్యోదయ్ బ్యాంకులో రెగ్యులర్ సిటిజెన్లకు 4 నుంచి 9.01 శాతం, 4.40 శాతం నుంచి 9.25 శాతం వరకు వడ్డీ రేట్లు ఉన్నాయి.

# లక్షను రూ. 15 కోట్లు చేసిన స్టాక్ ఇది.. టార్గెట్ ప్రైస్ భారీగా పెంపు!

స్టాక్ మార్కెట్లలో షార్ట్ టర్మ్ కంటే దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లు మంచి రిటర్న్స్ అందుకుంటారన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు మనం అలాంటి ఒక స్టాక్ గురించే తెలుసుకుందాం. ఇక్కడ ముఖ్యంగా బోనస్ షేర్లతోనే ఇన్వెస్టర్ల పంట పండిందని చెప్పొచ్చు. ఒకటి కాదు, రెండు కాదు ఏకంగా ఐదు సార్లు బోనస్ షేర్లను ఇష్యూ చేయడం విశేషం. దీంతో పెట్టుబడిపై ఎన్నో రెట్ల రాబడి అందుకున్నారు. దీని గురించి చూద్దాం. మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? లాంగ్ టర్మ్ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్ కేవలం స్టాక్ ధర పెరగడంతో మాత్రమే లాభం పొందదు. డివిడెండ్లు, బోనస్ షేర్లు, షేర్ల బైబ్యాక్, స్టాక్ స్ప్లిట్ వంటివి ఎన్నో ప్రభావితం చేస్తుంటాయి. దీంతో ఎలాంటి అదనపు పెట్టుబడి లేకుండానే అదిరిపోయే రిటర్న్స్ సొంతం చేసుకోవచ్చు. అందుకే దిగ్గజ పెట్టుబడిదారులు చాలా మంది కూడా స్టాను దీర్ఘకాలం హోల్డ్ చేయాలని చెబుతుంటారు. సక్సెస్ అయింది ఎక్కువగా అలాంటి వారే కావడం విశేషం. అలా దీర్ఘకాలంలో పెద్ద మొత్తంలో రిటర్న్స్ అందించిన స్టాక్స్‌లో ఒకదాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. అదే సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్.



లాంగ్ టర్మ్ ఇన్వెస్టర్లకు ఇది ఏకంగా 1,38,900 శాతం రిటర్న్స్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ స్టాక్ ధర రూ. 112 లెవెల్స్‌లో ఉంది. గత కొంత కాలంగా ఈ షేరు కాస్త ఒడుదొడుకులకు లోనైంది. అంతలా రిటర్న్స్ అందించలేదు. ఏడాదిలో 70 శాతం రిటర్న్స్ ఇచ్చినప్పటికీ సుదీర్ఘ కాలంలో మాత్రం భారీగా పెరిగింది. దీని మార్కెట్ విలువ ప్రస్తుతం రూ. 75.62 వేల కోట్లుగా ఉంది. 52 వారాల గరిష్ట ధర రూ. 126.50 కాగా.. కనిష్ట ధర రూ. 111.40 గా ఉంది. షార్ట్ టర్మ్‌లో పెద్దగా రిటర్న్స్ అందించని ఈ స్టాక్ లాంగ్ టర్మ్‌లో ఇన్వెస్టర్ల పంట పండించింది. తలరాతనే మార్చేసింది. 1999లో ఈ స్టాక్ ధర పైసా కంటే తక్కువే. అంటే 25 ఏళ్ల కింద కిందట ఈ స్టాక్‌లో రూ. లక్ష పెట్టుబడి పెట్టి అలాగే హోల్డ్ చేసినట్లయితే ఆ పెట్టుబడి ఇప్పుడు రూ. 15 కోట్లకు చేరింది.
5 సార్లు బోనస్ షేర్లు.. రెండు దశాబ్దాల వ్యవధిలో ఈ కంపెనీ ఏకంగా 5 సార్లు బోనస్ షేర్లను ప్రకటించింది. ప్రతిసారీ 1:2 రేషియోలో అంటే ఇన్వెస్టర్ దగ్గర ఉన్న ప్రతీ 2 షేర్లకు అదనంగా ఒక షేరు ఉచితంగా వచ్చి చేరింది. ఇలా మొత్తం 5 సార్లు ఇన్వెస్టర్లు ఫ్రీ షేర్లు పొందారు. మొదటగా 2012లో బోనస్ షేర్లు ప్రకటించగా.. తర్వాత మరో 4 సార్లు ఆఫర్ చేసింది. దీంతో షేర్ల సంఖ్య విపరీతంగా పెరిగిందని చెప్పొచ్చు. మదర్‌సన్ స్టాక్ రానున్న రోజుల్లో కూడా ముందుకు దూసుకెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ ప్రభుదాస్ లీలాధర్ ఈ స్టాక్ బుల్లిష్ జోన్‌లో ఉన్నట్లు చెబుతోంది. స్టాక్ రేటింగ్ పెంచింది. బై కాల్ ఇచ్చి టార్గెట్ ప్రైస్‌ను రూ. 150 గా పేర్కొంది. ప్రస్తుత ధరతో పోలిస్తే ఇది దాదాపు 30 శాతం ఎక్కువే. ఇటీవల డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో ఈ కంపెనీ ఏకీకృత ప్రాతిపదికన రూ. 25,752. 26 కోట్ల నికర ఆదాయాన్ని ప్రకటించింది. నికర లాభం రూ. 570 కోట్లుగా నమోదైంది.

# రూ.1 లక్షకు ఎంతొస్తుంది? పన్ను ఆదాకు ఏది బెస్ట్?

మీరు పన్ను ఆదా కోసం పెట్టుబడి పెట్టాలనుకుంటు న్నారా? మార్చి 31వ తేదీలోపు పూర్తి చేయండి. అలాగే కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ ఎన్ఎస్‌సీ, 5 ఏళ్ల ట్యాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్.. ఈ రెండింటిలో ఏది బెటర్? రూ.1 లక్ష డిపాజిట్ పై ఎందులో ఎంతొస్తుంది? ట్యాక్స్ బెనిఫిట్స్ ఎలా ఉన్నాయి.. అనేది తెలుసుకుందాం. పన్ను ఆదా పెట్టుబడుల కోసం చాలా రకాల మార్గాలు ఉన్నాయి. అందులో చాలా పాపులర్ అయినవి కేంద్ర పథకం నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్, 5 ఏళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్. ఈ రెండింటిలో పన్ను ఆదా బెనిఫిట్స్ తో పాటు ఇతర ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఈ రెండింటిని పోల్చి చూసినప్పుడు ఎందులో ఎక్కువ లాభం? ఈ రెండు పథకాల ప్రయోజనాలు, పరిమితుల గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ఈ స్కీమ్స్‌లో రూ.1 లక్ష డిపాజిట్ చేస్తే ఎంత లాభం ఉంటుంది? నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్‌లో ప్రస్తుతం 6.8 శాతం వడ్డీ రేటు వస్తోంది. ప్రతి ఏటా కంపౌండింగ్ బెనిఫిట్స్ లభిస్తాయి. అదే ట్యాక్స్ సేవింగ్స్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల విషయానికి వస్తే వడ్డీ రేట్లు బ్యాంకులను బట్టి 6 శాతం నుంచి 8 శాతం వరకు ఉన్నాయి. ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ జమ చేస్తారు. ఎఫ్‌డీ రేట్లు ముందుగా ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తాయి. ఎన్ఎస్‌సీ పెట్టుబడులు సెక్షన్ 80సీ పరిధిలోకి వస్తాయి. దీంతో రూ.1.5 లక్షల వరకు పన్ను ఆదా చేసుకోవచ్చు. ఇది ఓవరాల్ రిటర్న్స్ ని పెంచుతుంది. మరోవైపు.. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వచ్చే వడ్డీ అనేది ట్యాక్స్ పరిధిలోకి వస్తుందని గుర్తుంచుకోవాలి. రూ. 40 వేల వడ్డీ లిమిట్ దాటితో 10 శాతం టీడీఎస్ కట్ అవుతుంది. ఇది సీనియర్ సిటిజన్లకు రూ.50 వేలుగా ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపైనా రూ.1.5 లక్షల వరకు పన్ను బెనిఫిట్స్ పొందవచ్చు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌లో కనీసం రూ.100 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్ఠ పరిమితి అంటూ ఏమీ లేదు. 5 ఏళ్ల ఫిక్స్‌డి డిపాజిట్లలో



బ్యాంకులను బట్టి పెట్టుబడి లిమిట్ మారుతుంటుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ స్కీమ్ లో 5 ఏళ్ల లాకిన పీరియడ్ ఉంటుంది. ప్రత్యేక సందర్భాల్లో ప్రీమెచ్యూర్ చేస్తే పెనాల్టీలు కట్టాలి. ఎఫ్‌డీలు సైతం 5 ఏళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. అయితే, కొన్ని బ్యాంకులు ప్రీమెచ్యూర్ విత్ డ్రా ఆప్షన్ అందిస్తున్నాయి. అయితే పెనాల్టీలు ఉంటాయి. ఈ రెండు పథకాలు చాలా తక్కువ రిస్క్ ఉండే పథకాలు. ఎన్ఎస్‌సీ స్కీమ్ కి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉంటుంది. అలాగే డిపాజిట్లకు రూ.5 లక్షల వరకు ఇన్సూరెన్స్ కవరేజీ ఉంటుంది.

# వెంటనే పూర్తి చేయాలని ఆదేశం!

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొన్ని ఎంపిక చేసిన బ్యాంకులకు తీవ్ర హెచ్చరికలు చేసింది. సైబర్ దాడులు జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సెక్యూరిటీని తీవ్రతరం చేయాలని ఆదేశించింది. సీఎస్ఐటీఈ ప్రత్యేక తనిఖీల్లో లోపాలు గుర్తించినట్లు వెల్లడించింది. బ్యాంకుల పని తీరు, వాటి భద్రతపై ఎప్పటికప్పుడు నిఘా వేస్తుంది రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా. మార్గదర్శకాలను ఉల్లంఘించిన బ్యాంకులపై చర్యలు తీసుకోవడంతో పాటు సైబర్ దాడుల వంటి రిస్కులు ఎక్కువగా ఉన్న వాటిని హెచ్చరిస్తుంది. తాజాగా అలాంటి హెచ్చరికలే చేసింది. కొన్ని బ్యాంకులకు తీవ్రమైన సైబర్ దాడుల ముప్పు పొంచి ఉన్నట్లు హెచ్చరికలు చేసిందని ఇండస్ట్రీ వర్గాలు తెలిపాయి. వాటిని ఎదుర్కొనేందుకు వెంటనే సెక్యూరిటీని బలోపేతం చేసుకోవాలని ఆదేశించినట్లు పేర్కొన్నాయి. ఈ మేరకు సైబర్ సెక్యూరిటీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎగ్జామినేషన్ సిఫార్సుల మేరకు బ్యాంకులకు హెచ్చరికలు పంపించింది రిజర్వ్ బ్యాంక్. తమ తనిఖీల్లో లోపాలు గుర్తించిన ప్రతి చోటా ఆర్‌బీఐ యాక్షన్ పాయింట్లను కూడా అందించింది. సీఎస్ఐటీఈ అనేది ఆర్‌బీఐకి అనుబంధంగా పని చేస్తుంది. విపత్తులను ఎదుర్కొనేందుకు బ్యాంకుల సన్నద్ధత, ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ ప్లాట్ ఫామ్స్ సామర్థ్యాలు, మోసాలను గుర్తించే సామర్థ్యం వంటి వివిధ రకాల బ్యాంకుల సామర్థ్యాలను అంచనా వేసేందుకు సహాయం చేస్తుంది. అన్ని బ్యాంకుల ఐటీ సిస్టమ్స్ లో లోతైనా పరిశీలన చేస్తుంది ఈ పర్యవేక్షణ బృందాలు. గ్రే ప్రాంతాలను గుర్తించి తీసుకువాల్సిన చర్యలను సూచిస్తాయి. అయితే, సాధారణంగా రిజర్వ్ బ్యాంక్ ప్రతి ఏటా నిర్వహించిన యాన్యువల్ రిస్క్ అసెస్మెంట్ తనిఖీలకు సీఎస్ఐటీఈ అనేది వేరుగా ఉంటుంది. బ్యాంకులపై నిఘా పెంచే క్రమంలో ఈ సెబర్ సెక్యూరిటీ ఫ్రేమ్ వర్క్ ప్రారంభించింది ఆర్‌బీఐ. 'బ్యాంకుల్లోని సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాల్లో ఉన్న లోపాలను గుర్తించేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సారి ఎక్కడ చర్యలు తీసుకోవాలో సూచిస్తూ కొన్ని యాక్షన్ పాయింట్లు అందించింది. ' అని ఓ బ్యాంక్ పేర్కొన్నట్లు మనీకంట్రోల్ పేర్కొంది. ఈ విషయంపై ఆర్‌బీఐకి ఇ-మెయిల్ పంపించగా ఎలాంటి సమాధానం రాలేదని తన కథనంలో పేర్కొంది. మరోవైపు.. ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ టి.రాబి శంకర్ ఫిబ్రవరి 9 వ తేదీన కీలక వ్యాఖ్యలు చేశారు. బ్యాంకింగ్ సెక్టార్ సరికొత్త సైబర్ సెక్యూరిటీ రిస్క్‌లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కస్టమర్ల సౌకర్యం సహా ఇతర అంశాలపై ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని, దాంతో పాటు మెరుగైన సౌకర్యాలను అందించాలన్నారు. ఈ మేరకు ముంబైలో జరిగిన 19 వ బ్యాంకింగ్ టెక్నాలజీ కాన్ఫరెన్స్ లో పేర్కొన్నారు. బ్యాంకులు తమ సెక్యూరిటీ వ్యవస్థలను బలోపేతం చేసుకోవాలని, లోపాలు గుర్తించిన వాటిని సరి చేసుకోవాలన్నారు.

# అడుగు దూరంలో మూడో ప్రపంచ యుద్ధం..

ఉక్రెయిన్‌తో గత రెండు సంవత్సరాలుగా యుద్ధం చేస్తోన్న రష్యా.. తన పంతం నెగ్గించుకునేందుకు ఎంతటి సాహసానికైనా వెనుకాడబోమని అంటోంది. ఆ దేశ అధ్యక్షుడు పుతిన్.. పలుసార్లు అణు యుద్ధం గురించి కూడా హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు నాటో బలగాలు సాయం చేయడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలో రష్యా, అమెరికా నేతృత్వంలోని నాటో కూటమి మధ్య ఘర్షణ తలెత్తితే అది మూడో ప్రపంచ యుద్ధానికి దారితీస్తుందని పుతిన్ అన్నారు. అయితే, దీన్ని ఎవరూ కోరుకోవడం లేదని తెలిపారు. నాటో దళాలు ఇప్పటికే ఉక్రెయిన్‌లో ఉన్నాయని చెప్పారు. మూడో ప్రపంచ యుద్ధం అడుగు దూరంలో ఉందని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ దేశాలను హెచ్చరించిన పుతిన్.. అమెరికా నేతృత్వంలోని నాటో సైనిక కూటమి, రష్యా మధ్య ప్రత్యక్ష వైరుధ్యం అంటే మూడో ప్రపంచ యుద్ధానికి ఒక అడుగు దూరంలో ఉందని, అయితే అలాంటి దృశ్యాన్ని ఎవరూ కోరుకోవడం లేదని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై యుద్ధంతో రష్యా, పశ్చిమ దేశాల మధ్య సంబంధాలు 1962లో క్యూబా సంక్షోభం తర్వాత అత్యంత దారుణంగా దెబ్బతిన్నాయి. పుతిన్ తరుచూ అణు యుద్ధం గురించి హెచ్చరించినా కానీ ఉక్రెయిన్‌లో ణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం తనకు ఎప్పుడూ కలగలేదని చెప్పారు.రాబోయే రోజుల్లో ఉక్రెయిన్‌లో నాటో సైనిక దళాలను మోహరించడాన్ని తాను తోసిపుచ్చలేనని గత నెలలో ఫ్రాన్స్ అధ్యక్షుడు



ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వ్యాఖ్యానించారు. వీటిని తూర్పు ఐరోపాలోని పలు దేశాలు మర్ధించాయి. ఈ క్రమంలో మెక్రాన్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. రష్యా, నాటో బలగాల మధ్య యుద్ధ ముప్పు గురించి రాయిటర్స్ అడిగిన ప్రశ్నలకు పుతిన్ పై విధంగా స్పందిం చారు. ఆధునిక ప్రపంచంలో ఏదైనా సాధ్యమే అని ఆయన బదులిచ్చారు. 'ఇది పూర్తి స్థాయి మూడో ప్రపంచ యుద్ధం.. ఒక అడుగు దూరంలో ఉంటుందని అందరికీ స్పష్టత ఉంది.. దీని గురించి ఎవరికీ ఆసక్తి లేదని నేను భావిస్తున్నాను' అని రష్యా చరిత్రలో అతిపెద్ద విజయం సాధించిన తర్వాత పుతిన్ విలేకరులతో అన్నారు. అయితే, ఉక్రెయిన్‌లో నాటో సైనిక సిబ్బంది ఇప్పటికే ఉన్నారని, రష్యా యుద్ధభూమిలో ఇంగ్లిష్, ఫ్రెంచ్ రెండింటినీ మాట్లాడిందని పుతిన్ తెలిపారు. 'ఇందులో మొదట వారికి ఎటువంటి మంచి జరగడం లేదు.. ఎందుకంటే వారు అక్కడ పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు' అని పేర్కొన్నారు.
ఇక, మార్చి 15 నుంచి 17 మధ్య రష్యా ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ దాడులను తీవ్రతరం చేసింది. సరిహద్దు ప్రాంతాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నించింది. ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడం అవసరమని మీరు భావిస్తున్నారా? అని అడిగిన ప్రశ్నకు పుతిన్.. దాడులు ఇలాగే కొనసాగితే తమ భూభాగాన్ని రక్షించడానికి రష్యా మరింత ఉక్రెనియన్ భూభాగం నుంచి బఫర్ జోన్‌ను సృష్టిస్తుందని చెప్పారు.
'ఈ రోజు జరుగుతున్న విషాద సంఘటనలను దృష్టిలో ఉంచుకుని, కీవ్ పాలనలోని భూభాగాల్లో ఒక నిర్దిష్ట 'శానిటరీ జోన్'ని సృష్టించడానికి మేము ఏదో ఒక సమయంలో బలవంతపు చర్యలు చేపడతాం' అని పుతిన్ అన్నారు. అయితే, దీనికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించడానికి నిరాకరించిన పుతిన్.. అటువంటి జోన్ రష్యన్ భూభాగాన్ని చేరుకోకుండా విదేశీ ఆయుధాలను నిరోధించడానికి తగినంత పెద్దదిగా ఉండాలని పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని తీవ్రతరం చేయడాన్ని మెక్రాన్ ఆపివేసి.. శాంతి స్థాపనలో కీలక పాత్ర పోషించాలని తాను కోరుకుంటున్నానని పుతిన్ అన్నారు.. 'నేను పదే పదే చెబుతున్నాను.. నేను మళ్లీ అదే చెబుతాను.. మేము శాంతి చర్చల కోసం ఉన్నాం.. కానీ శత్రువుల తూటాలు అయిపోతున్నందున కాదు' అని రష్యా అధ్యక్షుడు ఉద్ఘాటించారు.

# సార్వత్రిక ఎన్నికల వేళ ఈసీ సంచలన నిర్ణయం.. 6 రాష్ట్రాల హోం సెక్రటరీల తొలగింపు.. డీజీపీ కూడా!

లోక్‌సభ ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. 6 రాష్ట్రాలకు చెందిన హోం శాఖ సెక్రటరీలను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే ఓ రాష్ట్ర డీజీపీని కూడా విధుల నుంచి తప్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.
సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది.




లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, జారండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్ హోం శాఖ కార్యదర్శులను ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది.
అలాగే మిజోరం, హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వాల్లోని సీనియర్ అధికారులపై కూడా వేటు పడింది. మరోవైపు.. పశ్చిమ బెంగాల్ డీజీపీ రాజీవ్ కుమార్‌ను కూడా విధుల నుంచి ఎన్నికల సంఘం తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చాక ఈసీ తొలిసారి చర్యలు తీసుకుంది. బృహన్ ముంబై కార్పొరేషన్ అధికారులపైనా కూడా ఈసీ వేటు వేసింది. బీఎంసీ కమిషనర్, అదనపు, డిప్యూటీ కమిషనర్లను ఈసీ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ఇటీవల విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శు లను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలోనే బెంగాల్ పోలీస్ బాస్‌ను పక్కన పెడుతూ సంచలన ఉత్తర్వులు వెలువరించింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయా రాష్ట్రాల హోం శాఖ కార్యదర్శులను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.**

# నన్ను ఇంకేమీ మాట్లాడనివ్వకండి.. లాయర్‌కు సీజేఐ వార్నింగ్

ఎన్నికల బాండ్ల పథకం రద్దుచేసిన సర్వోన్నత న్యాయస్థానం.. ఆ వివరాలను బహిర్గతం చేయాలని ఎస్బీఐ, ఈసీలకు స్పష్టం చేసింది. దీంతో గతవారం ఎస్బీఐ వివరాలను అందజేయగా... ఈసీ వెబ్‌సైట్‌లో వాటిని ఉంచింది. ఈ నేపథ్యంలో డేటా అసంపూర్తిగా ఉందని మరో వ్యాజ్యం సుప్రీంకోర్టులో దాఖలైంది. దీనిపై విచారణ చేపట్టిన రాజ్యాంగ ధర్మాసనం.. మరో నాలుగు రోజుల్లో మొత్తం డేటా ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పింది. దీనిపై విచారణ సమయంలో అనుకోని సంఘటన జరిగింది.ఎన్నికల బాండ్ల అంశంపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ లాయర్ అదిశ్ అగర్వాల్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల బాండ్ల పథకం రద్దుకు సంబంధించిన తీర్పుపై సుమోటోగా సమీక్ష చేయాలని లాయర్ అదీశ్ అగర్వాల్ కోరడంతో చీఫ్ జస్టిస్ తీవ్రంగా స్పందించారు. 'మీరు సీనియర్ న్యాయవాది మాత్రమే కాదు ఎస్సీబీఏ అధ్యక్షుడు. నా సుమోటో అధికారాలను ప్రశిస్తూ లేఖ రాశారు. ఇవన్నీ ప్రచారానికి సంబంధించిన అంశాలు.. మేము దీనిలో భాగం కాలేం.. నన్ను ఇంకేమీ మాట్లాడనివ్వద్దు.. ఇది అసహ్యంగా ఉంటుంది' వార్నింగ్ ఇచ్చారు. అలాగే, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం అగర్వాల్ అభ్యర్థనను తప్పుబట్టారు. మేము దీనికి మద్దతు ఇవ్వబోమని వ్యాఖ్యానించారు. ఎన్నికల బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిలిపివేయాలంటూ రాష్ట్రపతి



ద్రౌపది ముర్ముకు ఆయన రాసిన లేఖ తీవ్ర గందరగోళం సృష్టించింది. అగర్వాల్ లేఖతో తమకు ఎలాంటి సంబంధం లేదని, అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని బార్ అసోసియేషన్ ప్రకటన చేసింది. రాష్ట్రపతికి లేఖ రాసేందుకు తాము అగర్వాలకు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేసింది. 'ఆల్ ఇండియా బార్ అసోసియేషన్ ఛైర్మన్ హోదాలో అగర్వాల్ ఈ లేఖ రాసినట్లు కన్పిస్తోంది.. అయితే కమిటీ సభ్యులు ఆయనకు అలా లేఖ రాసే అధికారం ఇవ్వలేదు.. అంతేకాక ఆ లేఖలో ఆయన వ్యక్తం చేసిన అభిప్రాయాలను వారెవ్వరూ సమర్థించడం లేదు... అగర్వాల్ చర్య, ఆయన రాసిన లేఖలోని వివరాలు సుప్రీంకోర్టు అధికారానికి భంగకరంగా ఉన్నాయి.. ఈ చర్యను తాము నిర్ద్వంద్వంగా ఖండిస్తున్నాం'బార్ అసోసియేషన్ తీర్మానం చేసింది. ఇక, రాష్ట్రపతికి అగర్వాల్ రాసిన లేఖలో 'రాజ్యాంగపరమైన ప్రతిష్టంభనను కలిగించే విధంగా తీర్పులు వెలువరించడానికి సుప్రీంకోర్టును అనుమతించకూడదు. పార్లమెంట్ ఔన్నత్యాన్ని దెబ్బతీసే విధంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించకూడదు... చట్టసభలో ప్రజాప్రతినిధులందరూ కలిసి తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా తీర్పులు ఇవ్వడాన్ని అనుమతించరాదు.. రాజకీయ పార్టీల పనితీరును ప్రశ్నించేలా తీర్పులు ఇవ్వకూడదు' అని ఆయన అభిప్రాయపడ్డారు. 'వివిధ రాజకీయ పార్టీలకు సహకరించిన సంస్థల పేర్లను బహిర్గతం చేయడం వల్ల కార్పొరేట్లు బలిపశువులవుతారు... తీర్పును అనుసరించి మొత్తం సమాచారాన్ని విడుదల చేస్తే, అంతర్జాతీయ వేదికలపై మనదేశం ఖ్యాతి దెబ్బతింటుంది' అని వ్యాఖ్యానించారు.





# గాంధీ తాత చెట్టు టీంతో...

రామ్ చరణ్ ప్రస్తుతం గేమ్ ఛేంజర్ నుంచి బయటకు వచ్చాడు. బుచ్చిబాబు ప్రాజెక్ట్ మీద ఫోకస్ పెట్టాడు. గత కొన్ని రోజులుగా రామ్ చరణ్ గుబురు గడ్డంతో కనిపిస్తున్నాడు. ఈ సారి బుచ్చిబాబు ఏం ప్లాన్ చేశాడో గానీ రామ్ చరణ్ లుక్స్, బాడీ మీద ఇప్పటికే చర్చలు జరుగుతున్నాయి. %=జ% 16 మూవీపై ఇప్పటికే అంచనాలు ఆకాశన్నంటేస్తున్నాయి. తాజాగా గాంధీ తాత చెట్టు టీంని అభినందించిన రామ్ చరణ్ ఫోటోలు బయటకు వచ్చాయి. ఇందులో రామ్ చరణ్ రగ్డ్ లుక్ చూసి అంతా ఫిదా అవుతున్నారు.


రామ్ చరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు ప్రాజెక్ట్ కోసం రెడీగా ఉన్నాడు. ఆల్రెడీ షూటింగ్ చకచకా జరుగుతోంది. ఇది వరకు జరిగిన షెడ్యూల్‌లో రామ్ చరణ్ సందడి చేశాడు. ఇప్పుడు బుచ్చిబాబు హీరో లేని సీన్లను షూట్ చేస్తున్నట్టుగా సమాచారం. ఇక నెక్స్ట్ వీక్ నుంచి రామ్ చరణ్ కూడా సెట్స్ మీదకు వెళ్లనున్నాడని సమాచారం. క్రికెట్ సీన్లను షూట్ చేస్తున్నారని నెట్టింట్లో టాక్ వినిపిస్తోంది. క్రికెట్ ఆడుతూ సిగరేట్ కాల్చే షాట్స్ అదిరిపోయాయ్ అని నెట్టింట్లో ఫ్యాన్స్ అయితే సందడి చేస్తున్నారు.

బుచ్చిబాబు ఏ స్టోరీ తీస్తున్నాడు.. ఏం చేస్తున్నాడు అన్నది ఎవ్వరికీ క్లారిటీ అయితే రావడం లేదు. ఒకప్పుడు కబడ్డీ అన్నారు.. మధ్యలో కుస్తీ అంటున్నారు.. ఇప్పుడేంట్రా క్రికెట్ అంటున్నారు అని నెటిజన్లు షాక్ అవుతున్నారు. ఇక సినిమా కథ ఏంటో ఇంకా ఎవ్వరికీ అర్థం కావడం లేదు. బుచ్చిబాబు మాత్రం పాన్ ఇండియాను మించేలా స్టోరీని రెడీ చేశాడని ఇండస్ట్రీలో టాక్స్ వినిపిస్తున్నాయి. ఇక ఈ చిత్రాన్ని ఇదే ఏడాదిలో రిలీజ్ చేయాలని పట్టుబట్టి షూటింగ్ చేస్తున్నట్టుగా తెలుస్తోంది.

తాజాగా రామ్ చరణ్, ఉపాసన వద్దకు గాంధీ తాత చెట్టు టీం వచ్చింది. రామ్ చరణ్ ఇంటికి వెళ్లిన ఈ టీం ఫోటోలు ఇప్పుడు బయటకు వచ్చాయి. సుకుమార్ కూతురు సుకృతి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీపై సెలెబ్రిటీలు ప్రశంసలు కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇక తాజాగా ఈ టీం అంతా కలిసి రామ్ చరణ్, ఉపాసన వద్దకు వెళ్లారు. వారితో కాసేపు ముచ్చట్లు పెట్టారు. ఇక రామ్ చరణ్ స్పెషల్‌గా సుకృతి పర్ఫామెన్స్ గురించి మాట్లాడుతూ పొగిడేసినట్టుగా తెలుస్తోంది. గాంధీ తాత చెట్టు టీంతో రామ్ చరణ్ ఇలా ముచ్చట్లు పెట్టిన ఫోటోలను ఫ్యాన్స్ చూసి ఫిదా అవుతున్నారు. రామ్ చరణ్ రగ్డ్ లుక్ చూసి అంతా అవాక్కవుతున్నారు. ఈ లుక్‌తో బాక్సాఫీస్ రికార్డుల్ని తిరగరాసేలా ఉన్నాడే అని అంతా అనుకుంటున్నారు. అభిమానులకు గేమ్ ఛేంజర్ చేసిన గాయాన్ని బుచ్చిబాబు సినిమాతో కవర్ చేసేందుకు రామ్ చరణ్ మరింతగా కష్టపడబోతోన్నాడనిపిస్తోంది.

# మహేష్ బాబుని బంధించిన రాజమౌళి..





మహేష్ బాబు రాజమౌళి ప్రాజెక్ట్‌కు సంబంధించిన అప్డేట్ ఇంత వరకు రాలేదని ఫ్యాన్స్ హర్ట్ అయిన సంగతి తెలిసిందే. ఆర్ఆర్ఆర్ వచ్చి రెండేళ్లు దాటింది. మహేష్ బాబు లుక్ కూడా మార్చుకుంటూ ఉంటున్నాడు. లుక్ ఎలా ఉంటుందో ఓ ఐడియా వచ్చింది కానీ షూటింగ్ ఎప్పుడు ఉంటుందో ఎవ్వరికీ అంతు చిక్కలేదు. దీంతో రాజమౌళి, మహేష్ బాబులపై మామూలుగానే సోషల్ మీడియాలో మీమ్స్ లెక్కలేనంతగా వచ్చాయి. తాజాగా రాజమౌళి వదిలిన వీడియో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.

ఇండియాలో ప్రస్తుతం మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్టుల్లో మహేష్ బాబు రాజమౌళి సినిమా కచ్చితంగా ఉంటుంది. ఇక తెలుగులో అయితే ఇదే నెంబర్ వన్ ప్లేస్‌లో ఉంటుంది. ఇక ఈ మూవీ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో ఎవ్వరికీ అంతు చిక్కలేదు. అటు రాజమౌళి ప్రీ ప్రొడక్షన్ పనులు అంటూ రెండేళ్లుగా సైలెంట్‌గానే ఉన్నాడు. మహేష్ బాబు జుట్టు పెంచుకుని దేశవిదేశాలు తిరుగుతూ ఉన్నాడు. ఇక అప్డేట్లు రావేమో అని ఫ్యాన్స్ తెగ ఆందోళన చెందారు. ఈ క్రమంలో మహేష్ బాబు వెకేషన్ల మీద వెకేషన్లు వేస్తుండటం.. సినిమా అప్డేట్ ఇవ్వకపోవడంతో ఫ్యాన్స్ కాస్త హర్ట్ అయ్యారు. ముందు మహేష్ బాబు పాస్ పోర్టుని లాక్కోండి సర్ అంటూ రాజమౌళికి రిక్వెస్టులు పెట్టినట్టుగా లెక్కలేనన్ని మీమ్స్ వచ్చాయి. ఇక ఇప్పుడు నిజంగానే రాజమౌళి ఆ పని చేశాడు. మహేష్ బాబు పాస్ పోర్టుని సీజ్ చేసేశాడు. సింహాన్ని ఇక బంధించేస్తున్నా అన్నట్టుగా ఓ శాడిస్టిక్ ఎక్స్ ప్రెషన్ ఇస్తూ ఓ వీడియోని రిలీజ్ చేశాడు. ఈ చర్యపై మహేష్ బాబు కూడా స్పందించాడు. ఒక్క సారి కమిట్ అయితే నా మాట నేనే వినను అని రిప్లై ఇచ్చాడు. ప్రియాంక చోప్రా కూడా ఇక హమ్మయ్య.. అన్నట్టుగా ఫైనల్లీ అని కామెంట్ చేసింది. ఇలా మమేష్ బాబు పాస్ పోర్టుని సీజ్ చేయడంతో సోషల్ మీడియా మొత్తం స్పందిస్తోంది. ఫన్నీ మీమ్స్, ట్రోల్స్‌తో మహేష్ బాబు రాజమౌళి మీద రకరకాల ఎడిటింగ్స్ చేస్తున్నారు. ఈ మీమ్స్ చూస్తుంటే అందరికీ పొట్ట చెక్కలయ్యేలా ఉంది. డార్లింగ్ సినిమాలోని సీన్, ఒక్కడు సినిమాలోని సీన్‌ను రీ క్రియేట్ చేసి అందులో మహేష్ బాబు, రాజమౌళిని పెట్టేస్తున్నారు. మేం ఏదో కామెడీగా పాస్ పోర్ట్ సీజ్ చేయండని అన్నాం సర్.. మీరు ఇలా నిజంగానే చేస్తారని అనుకోలేదంటూ నెటిజన్లు, మీమర్లు కామెంట్లు పెడుతున్నారు.

అంటే ఇక పాస్ పోర్ట్ ఇవ్వరా? అని మహేష్ బాబు అడగడం.. ఇచ్చేదేలే అన్నట్టుగా రాజమౌళి స్పందించడం ఆ మీమ్స్‌లో కనిపిస్తోంది. ఇక చేసేదేం లేక మహేష్ బాబు ఇతర మార్గాల్ని అన్వేషిస్తున్నాడట. పాస్ పోర్ట్ అవసరం లేని డెస్టినేషన్ల గురించి గూగుల్లో వెతుకున్నాతున్నాడంటూ ఫన్నీగా మీమ్స్ క్రియేట్ చేస్తున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా మొత్తం మహేష్ బాబు, రాజమౌళి హంగామానే నడుస్తోంది. చూస్తుంటే ఈ నెల నుంచే రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ అయ్యేలా ఉంది. ప్రియాంక చోప్రా కూడా హైదరాబాద్‌లోనే ఉంది. రాజమౌళి స్పీడు చూస్తుంటే మూవీని చాలా త్వరగానే ఫినిష్ చేసేలా ఉన్నాడు. ముందుగానే ప్రీ ప్లాన్డ్‌గా ప్రీ ప్రొడక్షన్ పనుల్ని కూడా ఫినిష్ చేశాడని సమాచారం.



# తక్కువ చేసి చూపించారు..



షాహిద్ కపూర్ కెరీర్ కబీర్ సింగ్ తరువాత పూర్తిగా మారిన సంగతి తెలిసిందే. అప్పటి వరకు ఎన్ని సినిమాలు చేసినా, ఎంత మంచి విజయాలు దక్కినా క్రెడిట్స్ మాత్రం వచ్చేవి కావు. కబీర్ సింగ్‌తో నార్త్ మొత్తం షాహిద్ కపూర్ జపం చేసేశారు. ఇక ఫర్జీ వెబ్ సిరీస్ కూడా బాగానే క్లిక్ అయింది. ఇప్పుడు దేవా అంటూ షాహిద్ కపూర్ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు.

షాహిద్ కపూర్ ప్రస్తుతం దేవా అంటూ ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో షాహిద్ కపూర్ కనిపించబోతోన్నాడు. జనవరి 31న ఈ చిత్రం థియేటర్లోకి రాబోతోంది. ఈ క్రమంలో షాహిద్ కపూర్ ప్రమోషన్స్‌లో భాగంగా అనేక విషయాల్ని పంచుకుంటూ ఉన్నాడు. ఈ సందర్భంలో తనను కొన్ని సందర్భాల్లో చాలా తక్కువ చేసి చూశారని, తాను అందరి కంటే తక్కువ అనే ఫీలింగ్‌ను తనలో కూడా కలిగించేలా చేశారని షాహిద్ కపూర్ చెప్పుకొచ్చాడు. ఇక షాహిద్ కపూర్ మాట్లాడిన ఈ మాటలతో జనాలు ఇదంతా కూడా పద్మావత్ సినిమా గురించే అని అంటున్నారు. ఆ టైంలో రణ్ వీర్ సింగ్, దీపిక పదుకొణెలే హైలెట్ అయ్యారని, అదంతా పీఆర్ మాఫియా అని.. షాహిద్ కపూర్‌కు రావాల్సిన పేరుని రానివ్వలేదని, ఆ చిత్రంలో అసలు షాహిద్ కపూర్‌కు కూడా గుర్తింపు ఇవ్వలేదని, రావాల్సిన ప్రశంసలు కూడా రానివ్వలేదు అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. తాను అందరికంటే చాలా తక్కువ అనే భావాన్ని తనలోనూ కలిగేలా చేశారని, కానీ తాను తక్కువ కాదని తనకు తెలుసని షాహిద్ కపూర్ అన్నాడు. తానొక పోరాట యోధుడ్ని అని, ఇలాంటివి ఎన్నో దాటి ఇక్కడకు వచ్చానని, వీటిని కూడా ధాటేస్తాను అని తనకు తాను ధైర్యం చెప్పుకునే వాడ్ని అంటూ షాహిద్ కపూర్ తెలిపాడు. అయితే షాహిద్ కపూర్ మాటల మీద బాలీవుడ్ సర్కిల్లోని ఓ క్రిటిక్ కేఆర్కే కాస్త ఘాటుగానే స్పందించాడు. నువ్వు, రణ్ వీర్ సింగ్ ఇద్దరూ కూడా ఫ్లాప్ యాక్టర్లే.. మీ ఇద్దరూ ఫ్లాపులే ఎక్కువగా ఇచ్చారు.. రణ్ వీర్ కంటే నువ్వే ఇంకా ఎక్కువ ఫ్లాపులు ఇచ్చావ్ అంటూ కౌంటర్లు వేశాడు. ఇతగాడు వేసిన ట్వీట్ మీద కూడా చర్చలు జరుగుతున్నాయి. కొందరు షాహిద్ కపూర్ బెస్ట్ యాక్టర్ అంటే.. ఇంకొందరు రణ్ వీర్ సింగ్ బెస్ట్ యాక్టర్ అని ట్వీట్లతో వాగ్వాదానికి దిగుతున్నారు.

# కెరీర్ కోసం కుటుంబాన్ని త్యాగం చేశా

రష్మిక తాజాగా బాలీవుడ్ మీడియాతో ముచ్చటించింది. ఛావా ప్రమోషన్స్‌లో భాగంగా రష్మిక అనేక విషయాల్ని పంచుకుంటోంది. విక్కీ కౌశల్, రష్మిక జంటగా ఛావా చిత్రం తెరకెక్కింది. ఈ మూవీ ఫిబ్రవరి 14న రిలీజ్ కాబోతోంది. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ కథ ఆధారంగా ఈ మూవీని తీశారు. ట్రైలర్ రిలీజ్ తరువాత మూవీ మీద అంచనాలు పెరిగాయి. ఇక ఈ సినిమా ప్రమోషన్స్‌లో రష్మిక చెప్పిన విషయాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. రష్మిక ప్రస్తుతం ఇండియాలో క్రేజీ, బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది. యానిమల్, పుష్ప 2 సక్సెస్‌లు రష్మికను బాలీవుడ్‌లో నిలబెట్టేశాయి. రష్మిక బాలీవుడ్ దర్శకులతో చేసిన సినిమాల కంటే సౌత్ డైరెక్టర్లతో చేసిన సినిమాలే ఎక్కువగా విజయాలు సాధించాయి. ఇక ఇప్పుడు విక్కీ కౌశల్ హీరోగా ఛావా అనే సినిమాను రష్మిక చేసింది. ఈ మూవీ ఫిబ్రవరి 14న రాబోతోంది. రీసెంట్‌గా ట్రైలర్ రిలీజ్ అవ్వడంతో సినిమా మీద అంచనాలు పెరిగాయి. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ కథ ఆధారంగా ఈ ఛావా చిత్రాన్ని తెరకెక్కించారు. రష్మిక ఈ చిత్రంలో ఏసుబాయి పాత్రలో కనిపించబోతోంది. తన లుక్‌కు మంచి రెస్పాన్స్ రావడంతో రష్మిక ఫుల్ ఖుషీ అవుతోంది. ఇక రష్మిక బాలీవుడ్ మీడియాతో మాట్లాడుతూ తన ఫ్యామిలీని ఎంతగా మిస్ అవుతోందో చెప్పుకొచ్చింది. కెరీర్ కోసం కుటుంబాన్ని త్యాగం చేయాల్సి వస్తోందని రష్మిక బాధపడింది. ఒకటి కావాలంటే ఒకటి త్యాగం చేయాల్సి వస్తుందని.. యాక్టింగ్ కెరీర్‌లోకి వచ్చిన కొత్తలోనే తన తల్లి చెప్పిందట.

ఇక తన కెరీర్ కోసం కుటుంబాన్ని త్యాగం చేశానని, వారితో ఎక్కువగా సమయం గడపలేకపోతోన్నానని రష్మిక చెబుతూ బాధపడింది. తనకు తన చిట్టి చెల్లి అంటే ఎంతో ఇష్టమని, ప్రతీ రోజూ మెసెజ్‌లు చేసుకుంటామని చెప్పుకొచ్చింది. తన చెల్లి చాలా స్మార్ట్ అని చెబుతూ మురిసిపోయింది. గొప్ప వ్యక్తి, మహిళగా ఎదుగుతుందని తన చెల్లి గురించి రష్మిక చెప్పింది. ఇలా కంటిన్యూగా షూటింగ్స్ ఉండటంతో ఫ్యామిలీతో ఎక్కువ సమయాన్ని గడపలేకపోతోంటాను అని రష్మిక తన బిజీ లైఫ్ గురించి చెప్పింది. రష్మిక ప్రస్తుతం తెలుగులో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాను చేస్తోంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ఈ చిత్రం రూపొందుతోంది. ఇక పుష్ప 2, యానిమల్ సక్సెస్‌లతో రష్మిక బ్రాండ్ వ్యాల్యూ బాగానే పెరిగింది. దీంతో ఇక తెలుగు మేకర్లకు అందనంత రేంజ్‌లో రెమ్యూనరేషన్ పెంచేలానే ఉంది. ఇక ఛావా సినిమ్మ కూడా బ్లాక్ బస్టర్ అయితే.. పూర్తిగా బాలీవుడ్‌లోనే పాగా వేసేలా ఉంది.



# జిమ్‌లో తేజ్ కష్టాలు చూశారా?

సాయి ధరమ్ తేజ్ ప్రస్తుతం నెట్టింట్లో తన బాడీతో అందరినీ భయపెట్టించేస్తున్నాడు. సంబరాల ఏటి గట్టు సినిమా కోసం తేజ్ తన బాడీని తెగ కష్టపెడుతున్నాడు. కెరీర్‌లో ఫస్ట్ టైం ఇలా హెవీ వర్కౌట్లు చేస్తూ భారీగా బాడీని పెంచేస్తున్నాడు. తేజ్ శరీరాకృతిని చూసి అంతా నోరెళ్లబెట్టేయాల్సిందే. తేజ్ ఇంతలా కష్టపడుతున్నాడంటే.. దాని అవుట్ పుట్ ఇంకెలా వస్తోందో అని ఫ్యాన్స్ ఎగ్జైట్ అవుతున్నారు.

సాయి ధరమ్ తేజ్ అలియాస్ సాయి దుర్గా తేజ్ ప్రస్తుతం జిమ్‌లో ఎంత కష్టపడుతున్నాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సంబరాల ఏటి గట్టు మూవీ కోసం తేజ్ బాడీని పెంచేస్తున్నాడు. ఇప్పటికే తేజ్ కండలు తిరిగిన దేహంతో కనిపిస్తున్నాడు. సంబరాల ఏటి గట్టు టైటిల్ గ్లింప్స్‌లో తేజ్ కనిపించిన తీరుకి అంతా షాక్ అయ్యారు. తేజ్‌ను తొలిసారిగా అలాంటి లుక్కులో, గెటప్పులో చూడటంతో ఆడియెన్స్‌తో పాటుగా, అభిమానులు సర్ ప్రైజ్‌గా ఫీల్ అయ్యారు. ప్రస్తుతం సంబరాల ఏటి గట్టు మూవీ షూటింగ్ జరుగుతోంది. ఈ షూట్‌తోనే తేజ్ ఫుల్ బిజీగా ఉన్నాడు. షూటింగ్ అయిపోయాక మళ్లీ జిమ్‌లో కసరత్తులు స్టార్ట్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. అటు షూటింగ్, ఇటు జిమ్ అంటూ తేజ్ తీరిక లేకుండా గడిపేస్తున్నాడు. తాజాగా తేజ్ జిమ్‌లో కష్టపడుతున్న ఫోటోని ట్రైనర్ పోస్ట్ చేశాడు. చూస్తుంటే తేజ్ ఇక నా వల్ల కాదురా బాబోయ్ అంటూ దండం పెట్టినట్టుగా కనిపిస్తోంది.



ఈ ఫోటోలో తేజ్ బాడీని చూస్తే అంతా నోరెళ్లబెట్టేయాల్సిందే. ఈ బాడీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసేలానే ఉన్నాడు. విరూపాక్ష తరువాత తేజ్ ఎంత సెలెక్టివ్‌గా మారిపోయాడో అందరికీ తెలిసిందే. ఆచితూచి ప్రాజెక్టుల్ని ఎంచుకుంటున్నాడు. నచ్చిన, మెచ్చిన కథల్నే సెలెక్ట్ చేసుకుంటున్నాడు. ఈ సంబరాల ఏటి గట్టు మూవీని ఈ ఏడాదే రిలీజ్ చేయాలని అనుకుంటున్నారు. రీసెంట్‌గా ఈ మూవీ సెట్స్ వద్దకు వచ్చిన అభిమానుల్ని ప్రేమగా పలకరించాడు.

దాదాపు 350కి పైగా మంది అభిమానులు వస్తే.. వారందరి కోసం స్పెషల్‌గా ఏర్పాట్లు చేశాడు. అందరికీ కడుపు నిండా భోజనం పెట్టించి, ఫోటోలు ఇప్పించి మరీ పంపించాడు. తేజ్ మంచి మనసును చూసి అంతా ప్రశంసలు కురిపించారు. సోషల్ మీడియాలో ఈ ఫ్యాన్ మీటింగ్‌కు సంబంధించిన వీడియోలు, ఫోటోలు బాగానే వైరల్ అయ్యాయి. ప్రస్తుతం తేజ్ అయితే తన సినిమా కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడని ఈ జిమ్ ఫోటోలను చూస్తేనే అర్థం అవుతోంది.

# 'సిండికేట్'పై అవన్నీ రూమర్లే




రామ్ గోపాల్ వర్మ తాజాగా సిండికేట్ మీద వస్తున్న రూమర్లను ఖండించాడు. సిండికేట్ క్యాస్టింగ్ మీద సోషల్ మీడియాలో, మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై వర్మ స్పందించాడు. అవన్నీ అవాస్తవాలే అని, వాటిని నమ్మొద్దని, అసలు వివరాలను తానే త్వరలో ప్రకటిస్తాను అని వర్మ క్లారిటీ ఇచ్చాడు. మరి ఈ సిండికేట్ మీద వర్మ నిజంగానే సీరియస్‌గా ఉన్నాడా? లేదా? అన్నది ఇంకొన్ని రోజుల్లో తేలనుంది.

రామ్ గోపాల్ వర్మ తాజాగా సిండికేట్ సినిమాను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇన్నేళ్లుగా తీస్తూ వచ్చిన పిచ్చి సినిమాలు, చేసిన పాపాలను సిండికేట్ మూవీతో కడిగేసుకుంటాను అన్న టైపులో వర్మ చెప్పేశాడు. సత్య రీ రిలీజ్ తరువాత వర్మకు ఈ బుద్ధి వచ్చినట్టుగా ఉంది. ఒకప్పుడు సత్య, రంగీలా, సర్కార్ అంటూ బాలీవుడ్‌ను షేక్ చేశాడు ఆర్జీవీ. రక్త చరిత్ర తరువాత వర్మ ఇంత వరకు తన మార్క్‌ను చూపించలేదు. మధ్యలో బూతు బొమ్మల మీదే వర్మ ఎక్కువగా ఫోకస్ పెట్టాడు. ఇన్నేళ్లు ఇండస్ట్రీ ఇచ్చిన అవకాశాల్ని దుర్వినియోగం చేసుకున్నానని, ఇక ఇప్పుడు తన సత్తాను చాటుకుంటాని వర్మ చెబుతున్నాడు.

ఈ క్రమంలోనే సిండికేట్ అనే సినిమాను వర్మ అనౌన్స్ చేశాడు. ఈ మూవీ కాన్సెప్ట్ కూడా వర్మ చెప్పాడు. ఒకప్పుడు స్మగ్లింగ్, డీ కంపెనీ అంటూ ఇలా మాఫియా ఉందని, ఇప్పుడు అలాంటివేమీ లేవని, క్రైమ్ సమసిపోదు.. రూపాంతరం చెందుతుందని, మనుషులే అతి క్రూరమైన జంతువులు అన్నట్టుగా ఓ లైన్‌ను అనుకున్నాడట. ఇక ఈ సిండికేట్ మూవీకి సంబంధించిన వివరాల్ని త్వరలోనే ప్రకటిస్తానని వర్మ చెప్పాడు.

కానీ ఇంతలోనే సోషల్ మీడియాలో కొందరు రూమర్లు పుట్టించేశారు. వర్మకి క్లోజ్ అయిన వెంకటేష్, అమితాబ్ వంటి వారితోనే సిండికేట్ చేస్తాడని రూమర్లు క్రియేట్ చేశారు. వెంకీమామ, అమితాబ్, విజయ్ సేతుపతి వంటి వారితో సిండికేట్ మూవీని వర్మ ప్లాన్ చేస్తున్నాడంటూ ప్రచారాలు చేస్తూ వచ్చారు. ఈ రూమర్లు వర్మ వరకు చేరినట్టున్నాయి.

దీంతో వర్మ ఆ ప్రచారాల్ని కొట్టి పారేశాడు. అవన్నీ అవాస్తవాలే అని తేల్చి చెప్పేశాడు. ఇంకా ఫిక్స్ కాలేదని, అన్నీ పూర్తయితే తానే అధికారికంగా ప్రకటిస్తానని సోషల్ మీడియాలోని రూమర్లను నమ్మొద్దని వర్మ ట్వీట్ వేశాడు. నిజంగానే ఈ సిండికేట్ మూవీ పట్ల వర్మ సీరియస్‌గా ఉన్నాడా? మళ్లీ కమ్ బ్యాక్ ఇస్తాడా? అన్నది తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. అంతలోపు వర్మ తీసిన శారీ మూవీ వస్తుందా? లేదా? అన్నది చూడాలి.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,